# జూమ్ (ZÚME)

జూమ్ (ZÚME) మార్గదర్శక పుస్తకము

# విషయసూచిక

స్వాగతం, 5
ఎస్. ఓ. ఏ పి ఎస్, బైబిల్ చదువుట, 16
లెక్క అప్పగించు గుంపులు, 18
ప్రార్ధనా చక్రము, 26
**100** ప్రజల జాబిత,  30
దేవుని కథ (సువార్త),40
సృష్టి, తీర్పు, 41
బాప్తిస్మము, 44
3 నిమిషముల సాక్ష్యము,  47
ప్రభురాత్రి భోజనము, 57
ప్రార్ధన నడక, 60
బ్లెస్ ప్రార్ధన, 63
3/3 బృందముల ఫార్మాట్, 68
తర్ఫీదు చక్రము, 73
నాయకత్వపు బృందములు, 80
3 నెలల ప్రణాళిక, 96
తర్ఫీదు తనిఖీ అంశములు, 101
పియర్ మెంటరింగ్ బృందములు, 105
నాలుగు ఫీల్డ్స్ విశ్లేషణ 108
సులభతరమైన సంఘము -  తరాల పటం, 109
అపెండిక్స్, 110

# పరిచయం

సంఘము ఎలా ప్రారంభించబడిందనే విషయమును గురించి మీరెప్పుడైనా ఆశ్చర్యపోయారా?

మధ్యప్రాచ్య ప్రాంతంలో ఒక చిన్న శివార్లలో నివసించే ఒక అస్పష్టమైన వడ్రంగి కుమారుడి యొక్క కొంతమంది అనుచరులు ప్రపంచ జనాభాలో దాదాపుగా మూడింట ఒక వంతు జనాభాను ప్రపంచ విప్లవంగా ఎలా మార్చారు?

ఆదిమ సంఘము యేసును గురించి ఇతరులకు ప్రకటించుటకు ప్రపంచవ్యాప్తంగా సాధారణ ప్రజలను పంపింది. మొదటి చర్చి సాధారణ ప్రజలను దేశ నాయకులూ మరియు అధికారులు, పాలకులు మరియు రాజుల ముందు నిలబడటానికి పంపింది. ఆదిమ సంఘం సాధారణ ప్రజలను రోగులను నయం చేయటానికి, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించుటకు, చనిపోయినవారిని బ్రతికించటానికి మరియు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి దేవుని ఆదేశాలను బోధించుటకు పంపియున్నది.

వారు తమ ఆస్తిని విడిచిపెట్టారు, ఇతరులను అప్పుల నుండి రక్షించారు, పేదలకు రక్షణ కల్పించారు, బీదలను కనికరించారు మరియు చాలా సందర్భాలలో వారి నమ్మకాలకు తమ జీవితాలను పణంగా పెట్టారు.

ఆదిమ సంఘము లోకమును మార్చుటకు సాధారణ ప్రజలను పంపియున్నది.

మరియు వారు దానిని సాధించారు.

కానీ ఎలా? భవనములు లేక సిబ్బంది లేక బడ్జెట్ లేకుండా ఇదంతా ఎలా జరిగింది? ఇది ఎలా ప్రారంభించబడింది? మరియు ఇది ఎలా ఎదిగింది? జవాబు ఏదనగా – ఇది చాలా చిన్నదిగా ప్రారంభించబడింది. కేవలం కొంతమంది సాధారణ ప్రజలతోనే ప్రారంభించబడింది.

ఇది కేవలం ఆ సాధారణ ప్రజలతో అనగా నా వంటి మరియు మీ వంటి వారు – వారికి దేవుడేది చెప్పి యున్నాడో దానిని చేయుటకు వారిలో ఉన్న సిద్ధపాటు ద్వారా ఎదిగింది. సాధారణ ప్రజలు. సాధారణ సోపానాలు. దేవునికి విధేయత చూపుట. లోకమును మార్చుట.

మరియు అందులోని కేంద్రము యేసు ప్రభుపే.

అదంతయు దేవుని ప్రణాళికయై యున్నది.
మీరెందుకు ఇక్కడ ఉన్నారని మరియు విభిన్నతను కలిగించుటకు మీరెందుకు ఇక్కడ ఉన్నారని ఎప్పుడైనా ఆశ్చర్యపోయినట్లైతే మీరు జూమ్ (ZÚME) తర్ఫీదును గురించి మీరు ఎక్కువగా తెలుసుకొనవచ్చును.

దేవునికి విధేయత చూపుటకు మరియు లోకమును మార్చుటకు ఇది సాధారణ ప్రజల కొరకు తాయారు చేయబడిన సులభ సూత్రాలను నేర్చుకొనుటకు నిర్మితమైన ఆన్లైన్ కోర్సు జూమ్ (ZÚME) తర్ఫీదు. మరియు దీనిలో సమస్తమునకు కేంద్రము యేసు ప్రభువే.

మొదటి మెట్టుకు మీరు సిద్ధంగా ఉన్నారా?

ఇప్పుడే ఆగి ప్రార్థించండి.

జూమ్ (ZÚME) తర్ఫీదు మీ కొరకే అయితే దేవునిని అడగండి.

ఆయన మీకు "అవును" అని చెప్పినట్లయితే, తరువాత **www.ZumeProject.com** ను కనుగొనండి మరియు ప్రారంభించండి.

సులభం.

# జూమ్ (ZÚME) శిక్షణకు స్వాగతం!

మీరు ఇక్కడ ఉండుట మాకెంతో సంతోషం!

చిన్న గుంపులుగా కూడుకునే యేసు అనుచరులు ఆయన ఇచ్చిన గొప్ప ఆజ్ఞను నెరవేర్చుట మరియు అభివృద్ధి చెందే శిష్యులను తయారుచేయుటను నేర్చుకొనుటకు జూమ్ (ZÚME) తర్ఫీదు తయారు చేయబడింది.

## తరగతి ఫార్మాట్

జూమ్ (ZÚME) తర్ఫీదులో 9 ప్రాథమిక తరగతులు మరియు ఒక అధునాతన తరగతులు ఉంటాయి (మీ బృందము మీ ప్రాథమిక తరగతి పూర్తియైన తరువాత తిరిగి మరలా ఇక్కడకు రావలెను). ప్రతి తరగతి రెండు గంటలు వ్యవధిలో జరుగుతుంది మరియు అందులో:

- మీ బృందపు సభ్యులు శిష్యులను అభివృద్ధి చేయుటలో ప్రాథమిక సూత్రములను అవగాహన చేయుటకు విడియో మరియు ఆడియోలు సహాయపడతాయి.
- ఏదైతే పంచుకుంటారో దానిని గురించి మీ బృందము ఆలోచించుటకు బృందపు చర్చలు ఉపయోగపడతాయి.
- మీ బృందములో మీరు నేర్చుకున్న దానిని ఆచరణలో పెట్టుటకు సులభమైన అభ్యాసములు సహాయపడతాయి.
- తరగతుల మధ్యలో మీరు బృందము నేర్చుకొనునట్లు మరియు ఎదుగునట్లు తరగతుల సవాళ్ళు మీకు సహాయపడతాయి.

## ప్రార్థనతో ప్రారంభించుట మరియు ముగించుట

మీ కొరకు మీరు బృందము కొరకు ప్రపంచమంతటిలో అనేకమంది యేసు అనుచరులు మీ కొరకు ప్రార్థిస్తున్నారు మరియు మీరు ఈ వస్తు సముదాయములతో పని చేయుచుండగా మేము మీ కొరకు ప్రార్థించుటలో కొనసాగుతాము. మీ బృందము కూడా తప్పక ప్రార్థించునట్లు చూడండి.

ప్రతి తరగతి ప్రారంభంలో, మీ హృదయములను సిద్ధపరచునట్లు మరియు మీ సహవాస సమయమును నడిపించునట్లు పరిశుద్ధాత్మని మీరు ఆహ్వానించునట్లు మీ బృందములో ఒకరిని (లేక అనేక మందిని) ప్రార్థించమని

చెప్పండి. ప్రతి ఒక్కరినుండి ఆయన ఆశించిన దానిని తెలుసుకొనునట్లు మరియు ఆయనను ఎక్కువగా ప్రేమించునట్లు అవకాశము కల్పించినందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించునట్లు జ్ఞాపకముంచుకోండి!

ప్రతి తరగతి ముగింపులో, బృందముగా మరలా కలిసి ప్రార్థించుటకు మీకు ఒక అవకాశము కలుగుతుంది. దేవుడు మీకు బోధించిన దానిని అవగాహన చేసుకొనుటకు, అన్వయించుకొనుటకు మరియు ఇతరులతో పంచుకొనుటకు అవకాశమును తీసుకోండి. మీ బృందములో ప్రత్యేక అవసరతల గురించి ప్రార్థించుటకు జ్ఞాపకముంచుకోండి.

## బృందముగా చర్చించుట

మీ బృందముతో మీరు నేర్చుకొనిన దానిని గురించి చర్చించుటకు మీకు అనేక అవకాశములను కలిగియుంటారు. మీరు గమనించకుండా ఉన్నట్లైతే బృందపు చర్చలకు 10 నిమిషముల వ్యవధి మాత్రమే ఉంటుంది. ప్రతి ఒక్కరూ పాల్గొనునట్లు, వారి ఆలోచనలను మరియు ఉద్దేశ్యములను పంచుకొనునట్లు ప్రోత్సహించండి. మీ బృందములో ఒకరి ద్వారా దేవుడు మాట్లాడాలని ఆశించినట్లైతే దానిని మీరు కోల్పోవద్దు.

## తర్ఫీదులోనికి వెళ్ళుట

ఈ కోర్సు అంతటిలో మీ బృందము ఒకరిని ఒకరు కలుసుకొని మీరెలా ఉండాలో మరియు మీరు నేర్చుకొనిన దానికి విధేయులగుటకు మరియు పంచుకొనుటకు అవకాశము కలుగుతుంది. ఈ తర్ఫీదులోని ప్రాముఖ్యమైన అంశాన్ని దాటి వేయవద్దు కానీ తీర్పు తీర్చబడకుండా ఉండునట్లు జాగ్రత పడండి, ఎదుగునట్లు దేవుడు మీకు సున్నిత హృదయమునిచ్చునట్లు ప్రార్థించండి!

ప్రారంభించుటకు సిద్ధమేనా? మనము ప్రారంభించుదాము!

## తరగతి 01

ఈ తరగతిలో మీ బృందము జూమ్ (ZÚME) తర్ఫీదును గురించి పునర్విమర్శ చేస్తారు, మీరు శిష్యులనుతయారు చేయుటలో రెండు ప్రధాన సూత్రములను మరియు శిష్యులను అధికం చేయుటకు మరి రెండు సులభమైన సాధనములను గురించి కూడా మీరు నేర్చుకుంటారు.

# శిష్యులను తయారు చేయుట

వీక్షించండి / చదవండి మరియు చర్చించండి (15 నిమిషములు)

జూమ్ (ZÚME) తర్ఫీదుకు స్వాగతం!

"పులిసిన పిండికి" గ్రీకు పదమే జూమ్ (ZÚME). ఎక్కువ పిండిలో చిటికెడు పులిసిన పిండిని స్త్రీని గురించి యేసు మాట్లాడాడు. ఆమె పిండిలో పులిసిన పిండిని కలపగా ఆ పిండి పులియునట్లు పిండి అంతయు కలిసిపోతుంది.

ఇక్కడ యేసు మనకు తెలియజేయునదేమనగా ఒక సాధారణ వ్యక్తి చాలా స్వల్పమైన దానిని తీసుకొని చాలా పెద్దదైన దానిని ప్రభావితం చేయగలడు! మన స్వప్నమేదనగా యేసు చెప్పిన దానిని – అనగా దేవుని రాజ్యములో గొప్ప ప్రభావం చూపునట్లు అతి స్వల్పమైన వస్తువులను ఉపయోగించి సాధారణ ప్రజలకు సహాయపడుట!

యేసు తన శిష్యులకు ఇచ్చిన చివరి హెచ్చరికలు చాల సులభమైనవి. అయన ఇలా చెప్పాడు…

> *పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.*

యేసు యొక్క ఆజ్ఞ చాల సులభమైనది.... శిష్యులను చేయుట. మీరెక్కడకు వెళ్ళినా శిష్యులను చేయుటకు – అయన సూచనలు హెచ్చరికలు చాలా సులభమైనవి.

-- శిష్యులనుగా చేయుట మరియు వారికీ తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో బాప్తిస్మము ఇచ్చుట

-- అయన ఆజ్ఞాపించిన వాటన్నిటికి విదేయులగుటకు వారికి బోధించుటయే శిష్యులనుగా చేయుట.

కాబట్టి శిష్యులనుగా చేయుటకు తీసుకొనవలసిన మెట్లు ఏవి?

-- మనము ఎటు వెళ్ళుచున్ననూ మరియు మనము వెళ్తుండగా – మనము అన్ని సమయాలలో శిష్యులను చేయుట.
-- ఒకరు యేసును అనుసరించాలని నిర్ణయించినప్పుడు – వారు బాప్తిస్మము తీసుకొనవలెను.
-- వారు ఎదుగుచుండగా – యేసు ఆజ్ఞాపించిన వాటన్నిటికీ ఎలా విధేయత చూపాలో అనే విషయాలను ప్రతి శిష్యునికి బోధించాలి.

ఆయన ఆజ్ఞాపించిన వాటిల్లో ఒకటి శిష్యులను చేయుట కాబట్టి యేసు అనుసరించే ప్రతి శిష్యుడు కూడా శిష్యులను తయారు చేయవలెను. శిష్యులు శిష్యులను తయారు చేయవలెను. మరియు ఆ శిష్యులు కూడా శిష్యులను చేయవలెను. శిష్యులను అభివృద్ధి చేయుట. ఆ విధముగా జూమ్ (ZÚME) పని చేస్తుంది. అది పులిసిన పిండి వలె పని చేస్తుంది – పిండి పులిసేంత వరకు అది పిండి యంతయు కలిసి పోతుంది.

శిష్యులను చేయవలెనని యేసు ఈ ఆజ్ఞను ఇచ్చినప్పుడు, ఆయన ఒక వాగ్ధానము కూడా చేసియున్నాడు. యేసు చెప్పెను – **నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉంటాను**. యేసు ఎల్లప్పడూ మనతో ఉంటాడని వాగ్దానం చేసాడు. ఎందుకంటే ఆయన జీవించుచున్నాడు! కానీ అది యేసు యొక్క ప్రతి శిష్యుడు మనలో ప్రతి ఒక్కరూ  శిష్యులను చేయాలని యేసు కోరుతున్నాడని అర్ధం. అతను దానిని చేసియున్నాడు.

యేసు చెప్పాడు - *పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది.కాబట్టి మీరు వెళ్లి శిష్యులను చేయండి.* అయన తన అధికారము చొప్పన మనకు అనుగ్రహించియున్నాడు కనుక యేసు ఆ అధికారము మీద ఆధారపడుచున్నాడు. ఆయన మమ్ము్మను పంపినప్పుడు యేసు ఆధారపడే అధికారం - అతని అధికారం. దానికంటే ఎక్కువ అధికారం లేదని యేసు చెప్పాడు. ఏ సంప్రదాయమునకు ఎక్కువ అధికారం లేదు. సంస్కృతికి ఎక్కువ అధికారం ఉండదు. భూమి మీద ఏ శాస్త్రమునకు అధికారం లేదు.

యేసు చెప్పెను – ***వెళ్లి శిష్యులనుగా చేయండి.***

జూమ్ (ZÚME) లాగా – పులిసిన పిండివలె – సమస్తము నెరవేర్చబడు నంత వరకు మనము ముందుకు సాగుదాము.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – మీ బృందముతో ఈ క్రింది ప్రశ్నలను గురించి చర్చించండి:

ఒకవేళ యేసు తన శిష్యులలో ప్రతిఒక్కరినీ ఆయన గొప్ప ఆదేశమునకు విధేయత చూపాలని ఆశించినట్లైతే ఎందుకు కొందరు మాత్రమే శిష్యులను తయారు చేయుచున్నారు?

________________________________________________________________________________________

________________________________________________________________________________________

________________________________________________________________________________________

________________________________________________________________________________________

________________________________________________________________________________________

---

# శిష్యుడు అనగా నేమి?

వీక్షించుట / చదువుట లేక చర్చించుట (15 నిమిషములు)

శిష్యుడు అనగా నేమి? మరియు ఒకరిని మీరెలా చేస్తారు?

యేసు యొక్క శిష్యునికి ఆయన యేసు ఆజ్ఞలన్నిటికీ విధేయత చూపుట గురించి నీవెలా బోధిస్తావు? ఒక వ్యక్తి లోకములో బానిసగా ఉన్నట్లయితే ఆ వ్యక్తిని నేవెలా దేవుని రాజ్యపు వారసుడుగా చేయగలవు?

శిష్యుడు అనే మాటకు అనుసరించువాడు అని అర్ధము. కాబట్టి శిష్యుడనేవాడు దేవునిని అనుసరించేవాడు. యేసు చెప్పాడు – **పరలోకమందును భూలోకమందును సమస్త అధికారము నాకు అనుగ్రహించబడి యున్నది.** కాబట్టి దేవుని రాజ్యములో యేసు మనకు రాజుగా ఉన్నాడు. మనము ఈ రాజ్యమునకు పౌరులము కాబట్టి ఆయన చిత్తమునకు లోబడి యుండవలెను. ఆయన కోరికలు, ఉద్దేశ్యములు, ఆలోచనలు, ఆధిక్యతలు మరియు విలువలు ఉన్నతమైనవి మరియు ఉత్తమమైనవి. ఆయన వాక్యము న్యాయమై యున్నది.

కాబట్టి రాజ్యము న్యాయము ఏది?  రాజ్యపు పౌరులు ఏమి చేయవలెనని యేసు చెప్పాడు?

యేసు చెప్పెను – ***నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను.*** యేసు చెప్పెను – ***నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమింప వలెను.***

యేసు పాత నిబంధన నుండి – సమస్త ధర్మ శాస్త్రము మరియు ప్రవక్తల నుండి చెప్పబడిన దేవుని ఆజ్ఞలను ఇలా క్లుప్తీకరించి – దేవునిని ప్రేమించండి మరియు ప్రజలను ప్రేమించండి.

యేసు చెప్పెను – ***శిష్యులనుగా చేయుము.*** యేసు చెప్పెను – ***నేను మీకు ఆజ్ఞాపించినదంతయు వారికి బోధించుము.***

శిష్యులను చేయుట అనగా యేసు ఆజ్ఞాపించిన దంతయు వారికి బోధించుట --- నూతన నిబంధనలో ఇదంతయు ఇలా క్లుప్తీకరించబడింది --- **శిష్యులనుగా చేయుట**

ఒక శిష్యుడు దేవునిని, ప్రజలను ప్రేమిస్తూ యేసును అనుసరిస్తూ శిష్యులను చేయువాడు.

కాబట్టి సంఘమనగా ఏమి?

మీరు సంఘమును – మీరు వెళ్ళే ఒక భవనముగా ఆలోచిస్తూ ఉండవచ్చు. కానీ దేవుని వాక్యము సంఘమును గురించి  చెప్పనదేమనగా – మీకు చెందిన ప్రజలు ఒక సముహముగా కూడుకొనుటయే.

పరిశుద్ధ గ్రంథములో చర్చి అను మాట మూడు విధాలుగా ఉపయోగించబడింది--

--సార్వత్రిక సంఘము – ఇందులో ప్రజలందరూ నిన్న నేడు నిరంతరము యేసును అనుసరించేవారు

-- పట్టణము లేక ప్రాంతీయ సంఘము -- వీరు యేసును అనుసరించే ప్రజలు మరియు ప్రపంచములోని ఏదో ఒక ప్రాంతమునకు చెందిన వారు.

ఒక ఆత్మీయ కుటుంబము – దేవునిని, ప్రజలను ప్రేమిస్తూ యేసును అనుసరిస్తూ శిష్యులను తయారు చేసేవారు మరియు ఈ చివరి రకపు సంఘమును చెందిన వారుగా స్థానికంగా కలుసుకుంటూ ఉంటారు – ఈ రకపు సంఘము గృహములలో జరుపబడుతుంది లేక సులభ సంఘముగా పిలువబడుతుంది. ఈ సరళమైన చర్చిల సమూహాలు పెద్దవిగా చేయాలని అనుసంధానించినప్పడు, అవి ఒక నగరం లేదా ప్రాంతీయ చర్చిని ఏర్పరుస్తాయి.

ఆ సాధారణ చర్చిలు అన్ని ప్రాంతాల్లో నెట్వర్క్ మరియు చరిత్రలో విస్తరించి సార్వత్రికగా చర్చి తయారుచేయబడింది. ఆ సంఘము పెద్ద అక్షరము "C."తో మొదలవుతుంది.

సాధారణ చర్చిలు ఆధ్యాత్మిక కుటుంబాలుగా ఉంటూ యేసును వారి కేంద్రంగా మరియు వారి రాజుగా కలిగి ఉంటాయి. సాధారణ చర్చిలు దేవుణ్ణి మరియు ఇతరులను ప్రేమిస్తున్న ఆత్మీయ కుటుంబాలుగా ఉంటూ శిష్యులను తయారు చేయుటలో వృద్ధి చెందుతాయి.

కొన్ని సంఘములు భవనాలు మరియు కార్యక్రమములు, బడ్జెట్ మరియు సిబ్బందిని కలిగి యుంటాయి. కానీ సాధారణ సంఘములకు దేవునిని ప్రేమించుటకు మరియు ఇతరులను ప్రేమించుటకు మరియు శిష్యులను అధికం చేయడానికి వీటిలో ఏవియు అవసరం లేదు. ఏదైనా అదనపు పనుల వలన సంఘం చాలా క్లిష్టంగా తయారవుతుంది మరియు అభివృద్ధికి కష్టమవుతుంది, శిక్షణకు అవసరమైన భవనాలు మరియు కార్యక్రమములు మరియు బడ్జెట్లు మరియు సిబ్బంది వంటి విషయాలను సాధారణ సంఘములు వదిలిపేస్తాయి.

"జూమ్ (ZÚME)" అనగా "పులిసిన పిండి" అని అర్థం – ఒక సామాన్య, ఒకే గుంపును కలిగియున్న వ్యవస్థ త్వరగా వృద్ధి చెందుతుంది. జూమ్ (ZÚME) తర్ఫీదు వలన–మీరు పులిసిన పిండి లాగా – సరళమైన మరియు అభివృద్ధిని తోడ్పడతారు.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో చర్చించండి:

1. మీరు సంఘమును గురించి ఆలోచించినట్లైతే మీ మనస్సుకు ఏమి వస్తుంది?
2. చిత్రము మరియు సామాన్య సంఘము యొక్క విశదీకరణ మధ్య తేడా ఏమిటి?
3. అభివృద్ధికి ఏది సులభమైనది మరియు ఎందుకు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

# ఆత్మీయ ఊపిరి

వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)

ఊపిరియే జీవితము

మనము ఊపిరి పీలుస్తాము. ఊపిరి వదులుతాము. జీవితము.

ఊపిరి అనునది దేవుని రాజ్యములో ప్రాముఖ్యమైనది. వాస్తవముగా, దేవుడు తన ఆత్మను – "ఊపిరి" అని పిలుస్తున్నాడు.

రాజ్యములో, మనము దేవుని నుండి వినినప్పుడు ఊపిరి పీలుస్తాము. ఆయన వాక్యమైన – బైబిల్ నుండి మనము వినినప్పుడు మనము ఊపిరి పీలుస్తాము. దేవునితో మనము మాట్లాడే – ప్రార్థన ద్వారా ఆయన నుండి మనము వినినప్పుడు మనము ఊపిరి పీలుస్తాము. సంఘమైన ఆయన శరీరం, యేసు యొక్క అనుచరుల ద్వారా దేవుని నుండి మనము వినినప్పుడు మనము ఊపిరి పీలుస్తాము. ఆయన కార్యములు – అనగా కార్యక్రమములు, అనుభవములు మరియు కొన్నిసారు దేవుడు తన పిల్లలను బాధలు మరియు శ్రమలలో గుండా వెళ్ళుటకు అనుమతించుట ద్వారా మనము దేవుని నుండి వినినప్పుడు మనము ఊపిరి పీలుస్తాము.

దేవుని రాజ్యములో దేనినైతే మనము వింటామో మనము దానిని మీద పని చేసినప్పుడు మనము దేవుని నుండి వింటాము. మనము విధేయత చూపినప్పుడు మనము దేవుని నుండి వింటాము. విధేయతను దేవుని మాట వినుట అనగా మన ఆలోచనలను, మన మాటలను లేక మన క్రియలను యేసుతో మరియు ఆయన చిత్తముతో క్రమపరచబడుతుంది. కొన్నిసార్లు విధేయతకు శ్వాసించడం యేసు మనతో పంచుకున్నదాన్ని పంచుకోవడం - ఆయన మనకు ఇచ్చినదానిని ఇవ్వడం - దేవుడు మనల్ని ఆశీర్వదిస్తున్న విధంగా ఇతరులను ఆశీర్వదించవచ్చు.

యేసు యొక్క శిష్యుని కోసం - ఈ శ్వాస పీల్చుట మరియు విడుచుట చాల క్లిష్టమైనది. ఇదే మన జీవితం.

యేసు చెప్పెను - ***తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును.***

యేసు చెప్పెను - *ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానినిగూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు.*

*యేసు చెప్పినదేమనగా ఆయన మాట్లాడిన ప్రతి మాట మరియు ఆయన చేసిన ప్రతి పనియు దేవుని వద్దనుండి వినుట మరియు ఆయన మాటలకు విధేయత చూపుట ద్వారానే చేసెనని చెప్పెను.*

ఊపిరి ఊదుట – దేవుని వద్ద నుండి వినుట

శ్వాసించుట – మీరు దేనిని వింటారో దానికి విదేయులగుట మరియు దానిని ఇతరులతో పంచుకొనుట.

యేసు తన శిష్యులు పరిశుద్ధాత్మ – అయన ఉపిరి – నుండి కూడా వింటారని చెప్పాడు – మరియు అది ఆయనను అనుసరించే ప్రతి ఒక్కరిలోను ఊదబడుతుంది.

యేసు చెప్పెను - ***ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.***

ఊపిరి ఊదుట – దేవుని వద్ద నుండి వినుట

శ్వాసించుట – మీరు దేనిని వింటారో దానికి విదేయులగుట మరియు దానిని ఇతరులతో పంచుకొనుట.

మనమెలా జీవించాలో యేసు మనకు చూపిస్తున్నాడు.

కాబట్టి మనము దేవుని స్వరమును ఎలా వింటాము? మనము దేనికి విధేయత చూపాలో ఎలా తెలుసుకుంటాము?

యేసు తనను తను “మంచి కాపరి” అని పిలిచాడు. యేసు తన శిష్యులను “గొర్రెలు” అని పిలిచాడు.

యేసు చెప్పెను - ***నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును.***

యేసు చెప్పెను - ***దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను.***

యేసు యొక్క అనుచరులుగా మనం ఆయన స్వరమును వినుటకు మనము సమర్పించుకొనవలెను.

మనము నెమ్మదిగా ఉండుట ద్వారా ఆయన స్వరమును వినగలము. మనము యేసు మీద దృష్టిను ఉంచుట ద్వారా మనము ఆయన స్వరమును వినగలము. మన ఆలోచనలలో, మన దర్శనములలో, మన భావనలలో మరియు

మన మనస్సులలో అయన స్వరమును వినగలము. మనం దేనినైతే వింటున్నామో దానిని వ్రాసుకొనినప్పడు మరియు దానిని పరీక్షించినప్పడు ఆయన స్వరమును వింటాము.

ప్రతి స్వరము, ప్రతి ఆలోచన కాదు, ప్రతి దృష్టి, భావన లేదా ముద్ర కాదు దేవుని స్వరమే. కొన్నిసార్లు ఇది శత్రువు యొక్క స్వరము. యేసు మన శత్రువు అబద్దీకుడు మరియు అబద్ధములకు జనకుడు అని చెప్పాడు. మన శత్రువు దొంగిలించి, చంపి, నాశనం చేస్తాడని యేసు చెప్పాడు.

కానీ మనము ఆయన స్వరమును వింటాము మరియు మాట్లాడునది ఆయనే అని మనము గ్రహిస్తాము.

అభ్యాసము మరియు ప్రార్థన ద్వారా దేవుని స్వరమును మనము తెలుసుకుంటాము. మనము వినేది దేవుని నుండి లేదా మరొక స్వరము అని తెలుసుకుని నేర్చుకోవచ్చు. మనము వినడాన్ని పరీక్షించడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి:

యేసు మాట్లాడేటప్పడు - అతని స్వరము ఎప్పడూ అయన వ్రాతపూర్వక వాక్యమైన - బైబిల్ - ఇప్పటికే మనకు తెలిపిన దానితో ఏకీభవిస్తుంది. అయన మాట్లాడే స్వరము అతని వ్రాసిన  వాక్యమునకు ఎన్నటికీ విరుద్ధంగా లేదు.

యేసు మాట్లాడుతున్నప్పడు - ఆయన స్వరం మన హృదయాలను ఆశ మరియు శాంతి భావాన్ని ఇస్తుంది. అతని స్వరము మనలను ఖండించదు లేదా నిరుత్సాహపరచదు. యేసు ఖండించడు. యేసు ప్రేమలో సరిచేస్తాడు.

యేసు స్వరము శరీర కార్యములను గురించి - లైంగిక అనైతిక మరియు కల్మషము, చెడ్డ, విగ్రహారాధన మరియు మంత్రవిద్య, ద్వేషం మరియు అసమ్మతి, అసూయ మరియు కోపం, స్వార్థపూరిత లక్ష్యాలు, విభేదాలు, వర్గాల మరియు అసూయ, మత్తు మదులను గురించి మాట్లాడదు. ఈ విషయాలు దేవుని స్వరము నుండి వచ్చేవి కాదు.

యేసు మాట్లడునప్పడు – ఆయన స్వరము ఆత్మ ఫలమును గురించి – ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాలుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశనిగ్రమును గురించి మాట్లాడును.

యేసు మాట్లడునప్పడు – అయన స్వరము సందేహముకన్నా ఆత్మ విశ్వాసమును అనుగ్రహించును. మన అంతరంగములో దేవుని నుండి వచ్చే జ్ఞానము మరియు సమాధానమును అనుభవిస్తాము. మనము సమస్తమును ఒకేసారి వినలేము. మనము తెసుకోనవలసిన దానిని మాత్రమే మనకు కొద్దికొద్దిగా నేర్చుకుంటాము. కానీ మనము వినునది చాలా బలమైన – మార్చేది లేక మారిపోయేది కాదు.

యేసు యొక్క ప్రతి అనుచరుడికి ఒక శుభవార్త ఎదనగా మనము ఉపిరి ఊదినప్పుడు దేవుని నుండి వింటాము మరియు మనము ఊపిరి పీల్చినప్పుడు మనము విన్న దానిని ఇతరులతో పంచుకుంటాము – దేవుడు ఇంకా స్పష్టంగా మాట్లాడతాడు.

మన ద్వారా ఆయన ఉపిరి ఊదబడును.

మనము ఆయన స్వరమును మరింత స్పష్టముగా వింటాము. మనము ఆయన స్వరమును ఎరిగియున్నాము కాని ఇతరులది కాదు. లోకములో ఆయన కార్యములను మనము చూస్తాము మరియు మనము ఆయనతో కలుసుకోగలము మరియు ఆయనతో కలిసి పని చేయగలము.

మనము ఊపిరి ఊదుతాము. ఊపిరి పీలుస్తాము.

జీవము.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి:

1. దేవుని స్వరమును వినుట మరియు గుర్తించుటను నేర్చుకొనుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
2. దేవునికి చెవియొగ్గుట మరియు స్పందించుట అనునది నిజముగా ఊపిరితో సమానమా? ఎందుకు మరియు ఎందుకు కాదు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

# ఎస్. ఓ. ఏ. పి. ఎస్. బైబిల్ చదువుట

వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)

యేసు చెప్పెను - *కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములో వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి....*

యేసు యొక్క ప్రతి అనుచరుడు యేసు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నింటికి విధేయత చూపగలడు, అప్పుడు యేసు ఆజ్ఞాపించిన వాటిని వారు తెలుసుకొనవలసి యున్నది. గొప్ప ఆజ్ఞ మరియు గొప్ప ఆదేశం అనునవి దేవుడు మనకు చెప్పవలసిన వాటి యొక్క క్లుప్తీకరణయై యున్నది, కానీ ఒక అనుచరుడు దేవుడు వారిని దేనిని గురించి సృష్టించాడో ఆ పూర్తి కొలతలో ఎదుగుతూ ఉంటే అప్పుడు అప్పుడు వారు తెలుసుకొనవలెను మరియు మరి ఎక్కువగా విధేయత చుపవలెను.

బైబిల్ చదివే ఫార్మాట్ మీరు అవగాహన చేసికొనుటకు, విధేయత చూపుటకు పంచుకొనుటకు ఉపయోగపడుతుంది.

ఎస్ ఓ ఏ పి ఎస్ అనగా:

- **S**cripture (లేఖనము)
- **O**bservation (పర్యవేక్షణ)
- **A**pplication (అన్వయింపు)
- **P**rayer and (ప్రార్థన మరియు)
- **S**haring (పంచుకొనుట)

ఇది బైబిల్ ను నేర్చుకొని జ్ఞాపకముంచుకునే ఒక సులభమైన మార్గము మరియు ఇది యేసు యొక్క అనుచరుడు ఉపయోగించగలిగే ఒక ఫలవంతమైన బైబిల్ అధ్యయన పద్ధతి. మీరు బైబిల్ ను చదివినప్పుడు లేక వినినప్పుడు :

- లేఖనము: ఈరోజు మీకు అర్థవంతమైన ఒకటి కంటే ఎక్కువ వచనములను వ్రాయుము.
- పర్యవేక్షణ: బాగుగా అర్థం చేసికొనునట్లు ఆ వచనములను లేక మూల వాక్యములను తిరిగి మరలా వ్రాయండి.

- అన్వయింపు: మీ స్వంత జీవితములో ఈ ఆజ్ఞలకు విధేయత చూపుటలోని అర్థమును గురించి ఆలోచించండి.
- ప్రార్థన: మీరు నేర్చుకొనిన దానిని మరియు దానికి విధేయత చూపుటకు మీరెలా ప్రణాళిక వేసుకున్నారో దానిని దేవునితో చెప్పునట్లు ప్రార్థనను వ్రాయండి.
- పంచుకొనుట: మీరు నేర్చుకొనిన దానిని / అన్వయించుకొనిన దానిని మీరు పంచుకొనవలెనని దేవుడు కోరుకొనునట్లు ఆయనను అడగండి.

ఇక్కడ పనిచేయుచున్న ఎస్ ఓ ఏ పి ఎస్ యొక్క ఉదాహరణలను చూడండి:

ఎస్ – నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు "ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి". యెషయా 55:8,9

ఓ – ఒక మానవుడుగా, నాకు తెలిసినది చాలా తక్కువ మరియు ఎలా చేయాలో నాకు తెలియదు. కానీ దేవుడు ఏ విధంగానూ పరిమితమైన వాడు కాదు. ఆయన సమస్తమును చూచును మరియు ఆయన సమస్తమును ఎరుగును. ఆయన దేనినైనా చేయగలడు.

ఏ – దేవునికి సమస్తమును తెలియును గనుక ఆయన మార్గములు ఉత్తమమైనవి, నేను నా స్వంత మార్గములో పనులను చేయకుండా ఆయన మార్గములను అనుసరించినట్లైతే నా జీవితంలో నేను విజయాన్ని పొందుకుంటాను.

పి – ప్రభువా, మిమ్మును మరియు ఇతరులను సంతోషపరచే మంచి జీవితమును ఎలా జీవించవలెనో నాకు తెలియదు. నా మార్గములు తప్పుడు మార్గములోనికి దారితీస్తాయి. నా ఆలోచనలు గాయపరుస్తాయి. నేను అనుసరించుచుండగా పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించును గాక.

ఎస్ – నేను ఈ వచనములను మరియు ఈ అన్వయింపును నా స్నేహితుడైన స్టీవ్ తో పంచుకుంటాను, అతడు చాలా కష్టముల గుండా వెళ్తున్నాడు మరియు అతడు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ప్రాముఖ్యమైన నిర్ణయముల కొరకు అతనికి నడిపింపు అవసరము.

*గమనిక: యేసు అనుచరులుగా, మనము లేఖనములను అనుదినము చదవవలెను. ప్రతి వారము 25 – 30 అధ్యాయములు చదువుట ఉత్తమము. ఎస్ ఓ ఏ పి ఎస్ ను ఉపయోగించి అనుదిన ధ్యానమును వ్రాయండి.*

## లెక్క అప్పగించు బృందములు

వినుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)

యేసు చెప్పెను - ***"ఎవనికి ఎక్కువగా ఇయ్య బడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు; మనుష్యులు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో వాని యొద్ద ఎక్కువగా అడుగుదురు."***

యేసు లెక్క అప్పగించుటను గురించి అనేక కథనములను పంచుకున్నాడు మరియు మనము చేయు పనికి మరియు మాట్లాడే మాటలకూ ఎలా లెక్క అప్పగించవలెననే విషయంలో మనము బాధ్యత వహించవలెనని యేసు మనకు అనేక సత్యములను నేర్పించియున్నాడు. యేసు ఇప్పుడు మనకు ఈ విషయములు మనకు తెలియజేసియున్నాడు గనుక మనము తరువాత విషయముల కొరకు మనము సిద్ధముగా ఉండగలము. మనము ఆయనకు ఒకరోజు లెక్క అప్పగించవలసినవారమై యున్నాము గనుక ఇప్పుడు మనము ఒకరికొకరము లెక్క అప్పగించుకొనుట నేర్చుకొనవలసిన వారమై యున్నాము.

లెక్క అప్పగించు బృందములు ఇద్దరు లేక ముగ్గురుతో (పురుషులతో పురుషులు మరియు స్త్రీలతో స్త్రీలు) కూడుకుంటారు - వారు వారమునకు ఒకసారి కూడుకొని వారు కొన్ని ప్రశ్నలను సమూహమును కలిగి యుండి వాటిని చర్చిస్తారు తద్వారా అందులో నుండి వారు ఏయే విషయాల్లో యధార్థముగా వెళ్తున్నారనే విషయాలు మరియు సరి చేసుకొనవలసిన విషయాలు బయలు పరచబడతాయి.

యేసు యొక్క ప్రతి అనుచరుడు లెక్క అప్పగించవలసి యున్నది, కాబట్టి యేసు యొక్క ప్రతి అనుచరుడు ఇతరులతో లెక్క అప్పగించవలసి యున్నది.

*గమనిక – బృందములో ప్రతి ఒకరు పంచుకొనబడిన దానిని నిగూఢముగా ఉంచవలెనని తెలుసుకొనవలెను.*

**ఆక్టివిటీ** (45 నిమిషములు) – ఇద్దరు లేక ముగ్గురుతో కలిసి బృందములుగా కూడుకొనవలెను (పురుషులతో పురుషులు మరియు స్త్రీలతో స్త్రీలు) . తరువాత 45 నిమిషములు క్రింద ఇవ్వబడిన లెక్క అప్పగించు ప్రశ్నల ద్వారా

కలిసి పని చేయండి. మీరు ఈ తరగతి కంటే ముందు బృందముగా చదవలేదు కాబట్టి ముందు చదివిన ప్రశ్నలను వదిలివేయండి. జాబితాను అపెండిక్స్ లో కనుగొనగలరు మరియు ఇది ఒక గొప్ప ఎంపిక కాబట్టి మీరు మున్ముందు మీ తర్ఫీదులో పెట్టవచ్చును.

## లెక్క అప్పగించు ప్రశ్నలు

- గత వారపు అంశములు మీరు ఆలోచించుటకు మరియు జీవించుటకు మీకు రూపునిచ్చాయా?
- గత వారపు అంశములను మీరు ఎవరితోనైనా పంచుకున్నారా మరియు వారేలా పొందుకున్నారు?
- మీరు దేవుడు పనిచేయునట్లు గమనించి యున్నారా?
- మీ మాటలు మరియు క్రియల ద్వారా మీరు యేసు క్రీస్తు యొక్క గొప్ప తనమును ఎవరితోనైనా సాక్ష్యమిచ్చారా?
- మీరెప్పుడైనా లైంగిక పరమైన వస్తువులు మీ కంట పడ్డాయా లేక మీ మనస్సులో  అనవసర లైంగికపరమైన ఆలోచనలకు అనుమతిచ్చారా?
- మీరు డబ్బును ఉపయోగించుటలో దేవుని యజమాన్యమును గుర్తించారా?
- నీకు చెందనిది ఎప్పుడైనా ఆశించావా?
- మీ మాటల ద్వారా ఎప్పుడైనా ఇతరులను గౌరవమును లేదా భావనలను గాయపరచారా?
- మీరు మాటలో లేక క్రియలో లేక అతిశయించుటలో నిజాయితీ లేకుండా ఉన్నారా?
- మీరు ఎప్పుడైనా వ్యసనమునకు (సోమరితనము లేక క్రమశిక్షణ లేమికి) అలవాటు పడ్డారా?
- మీరు దుస్తులకు, స్నేహితులకు, పనికి లేదా ఆస్తులకు బానిసగా మారియున్నారా?
- ఎవరినైనా క్షమించుటలో మీరు విఫలమయ్యారా?
- మీరు ఏవైనా ఆతృతలు లేక చింతలను ఎదుర్కొంటున్నారా?
- మీరు ఎప్పుడైనా సణిగి లేక గొణిగి యున్నారా?
- మీరు కృతజ్ఞతా హృదయమును కలిగియున్నారా?
- మీ ప్రాముఖ్యమైన సంబంధాల్లో మీరు గౌరవించబడుతున్నారా, అవగాహన చేసుకుంటున్నారు మరియు దయార్ద్ర హృదయమును కలిగియున్నారా?
- ఆలోచన, మాట లేక క్రియలలో మీరు ఎటువంటి శోధనను ఎదుర్కొన్నారు మరియు ఎలా స్పందించారు?

- మీరు ఇతరులను ప్రత్యేకించి విశ్వాసులకు పరిచర్య చేయుటకు లేక ఆశీర్వదించుటకు మీరు ఎలా అవకాశములను తీసుకున్నారు?
- మీ ప్రార్థనలకు ప్రత్యేక జవాబులు పొందుకున్నారా?
- ఈ వారము మీరు చదువుట పూర్తి చేసియున్నారా?

## శుభాకాంక్షలు! మీరు తరగతి 1 పూర్తి చేసియున్నారు.

తరువాత తరగతికి సిద్ధపడునట్లు తీసుకొనవలసిన తరువాత మెట్లు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

---

## విదేయత చూపండి

ఇప్పడు మరియు తరువాత మీటింగ్ మధ్యలో ఎస్ ఓ ఏ పి యస్ బైబిల్ అధ్యాయనమును అభ్యాసం చేయుట ప్రారంభించండి. మత్తయి 5 -7 మీద దృష్టిని నిలిపి కనీసం రోజుకు ఒకసారి చదవండి. ఎస్ ఓ ఏ పి యస్ ఫార్మాట్ ను ఉపయోగించి అనుదినము నోట్సు వ్రాయండి.

## పంచుకొనండి

మీరు ఈ తరగతిలో నేర్చుకొనినట్లు సాధనములను ఉపయోగించి లెక్క అప్పగించు బృందమును ప్రారంభించమని దేవుడు కోరుకొనునట్లు దేవునిని అడుగుటకు సమయాన్ని గడపండి. మీరు వెళ్ళక ముందు ఆ వ్యక్తి పేరును మీ బృందముతో పంచుకోండి. లెక్క అప్పగించు బృందమును ప్రారంభిస్తున్నట్లు ఆ వ్యక్తితో చెప్పి ప్రతి వారం అతడు మీతో కలుసుకోనునట్లు ప్రోత్సహించండి.

## ప్రార్థించండి

దేవునికి మీరు విధేయులుగా ఉండుటకు మరియు మీలోను మీ చుట్టూ ఉన్న వారిలోనూ దేవుడు పని చేయునట్లు ఆయనను ఆహ్వానించుటకు సహాయపడునట్లు ప్రార్థించండి!

# తరగతి 02

ఈ తరగతిలో మీ బృందము దేవుని రాజ్యములో నిర్మాతలు మరియు వినియోగదారుల మధ్య తేడాను గురించి నేర్చుకుంటారు. మీరు శిష్యులను అధికం చేయుటకు మరి రెండు సులభమైన సాధనములను గురించి కూడా మీరు నేర్చుకుంటారు.

---

# తర్ఫీదులోనికి వెళ్ళుట

ప్రారంభించుటకు ముందు, పర్యవేక్షించుటకు కొంత సమయం తీసుకోండి. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు మార్గాల్లో సవాలు పొంది యున్నారు:

1. ఎస్ ఓ ఏ పి ఎస్ బైబిల్ చదివే పద్ధతిని మరియు అనుదిన కార్యక్రమ పుస్తకమును అభ్యాసం చేయుటకు ప్రారంభించమని మీకు చెప్పబడింది.
2. ఒక లెక్క అప్పగించు గుంపును ప్రారంభించటం గురించి మీరు ఎవరినైనా చేరుకోవాలని ప్రోత్సహించబడ్డారు.

మీ బృందం ఈ వారం ఎలా చేశారో చూడటానికి కొన్ని క్షణాలను తీసుకోండి.

# ప్రార్థించుట

మీ బృందములో ఎవరికైనా బృందముగా ప్రార్థించవలసిన ప్రత్యేక ప్రార్థన అవసరతలు ఉన్నట్లయితే అడగండి. బృందము పంచుకొనిన ప్రత్యేక విషయాల్లో దేవుడు సహాయపడునట్లు ఎవరినైనా ఒకరిని ప్రార్థించమని అడగండి.

అయన ప్రజలు ప్రార్థిస్తునప్పుడు మనము వినుటకు మరియు క్రియ చేయుటకు ఆయన వాక్యములో ఇవ్వబడిన వాగ్ధానములను బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలపండి. మీ సమయాన్ని ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ దేవుడు నడిపించునట్లు ఆయనను అడగండి.

---

# నిర్మాతలు vs వినియోగదారులు

వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)

తన పరిపూర్ణ ప్రణాళికలో, దేవుడు సమతుల్యతలో జీవించటానికి మనల్ని సృష్టించాడు – ఉత్పత్తి చేయుటకు మరియు దహించి వేయుటకు, సృష్టించటానికి మరియు ఉపయోగించుకోవటానికి మరియు నింపడటానికి మరియు మనం పోయుటకు నిశ్చయించుకున్నాము. కానీ, మన విరిగిన ప్రపంచంలో, ప్రజలు దేవుని ప్రణాళికను తిరస్కరించారు, మరియు అనేక మంది దేవుని పరిపూర్ణ సమీకరణం యొక్క భాగంలో మాత్రమే జీవిస్తూ తమ శక్తిని ఖర్చు చేస్తారు.

వారు నేర్చుకుంటారు కానీ వారు పంచుకోనరు. వారు నింపబడ్డారు కానీ వారు ఎప్పుడూ పోయరు. వారు మ్రింగివేస్తారు కానీ ఉత్పత్తి చేయరు. ఒకవేళ మనము శిష్యులను పెంచే అవకాశమున్నట్లయితే, వారు కేవలం వినియోగించేవారుగా మాత్రమే ఉండక నిర్మాతలుగా ఎలా ఉండాలో వారితో పంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఇలా ఉంది –

***మనము ఆత్మీయంగా ఎదుగుటకు - దేవుడు తన వ్రాతపూర్వకమైన మాటను ఉపయోగిస్తాడు – దానిని మనము లేఖనము లేక పరిశుద్ధ గ్రంధము అని పిలుస్తాము.***

ప్రతి శిష్యుడు లేఖనములను నేర్చుకోవటానికి, అర్థం చేసుకోవడానికి మరియు అన్వయించటానికి తర్ఫీదును కలిగి ఉండాలి. వేలాది సంవత్సరాలకు పైగా, అనేక మంది రచయితల ద్వారా దేవుడు తన మాటలు విని వాటిని గ్రహించిన నమ్మకస్థులైన వ్యక్తుల హృదయాల్లో మాట్లాడాడు. లేఖనములు మనకు దేవుని కథను, ఆయన ప్రణాళికలను, ఆయన హృదయాన్ని మరియు ఆయన మార్గాలను నేర్పుతాయి.

గత కాలములో, మీరు రెండు సాధారణ సాధనాలను నేర్చుకున్నారు - SOAPS బైబిలు అధ్యయనం మరియు లెక్క అప్పగించు బృందములు. రాబోయే తరగతిలో, మీరు మరింత సులభమైన సాధనం - 3 / 3 వంతుల గుంపులు నేర్చుకుంటారు. ఈ మూడు సాధనములు దేవుని వాక్యాలను నేర్చుకోవడం, అర్థం చేసుకుని, అన్వయించుకోవడానికి కలిసి పనిచేస్తాయి  మరియు కొత్త అనుచరులను సంరక్షించడానికి సహాయపడతాయి.

దేవుని వాక్యము వినుటకు మాత్రమే కాదు, కానీ దాని ప్రకారం క్రియ చేయుచు దానిని ఇతరులకు పంచుకునే వారుగా కుడా ఉండుట నేర్చుకోవాలి.

దేవుడు ఆయన పలికిన మాటలను ఉపయోగించును – మనము ఆత్మీయంగా ఎదుగుటకు – మనము దానిని ప్రార్ధన ద్వారా వివేచించవలెను.

ప్రార్ధన అనగా దేవునితో మాట్లాడుట మరియు ఆయన నుండి వినుట. ప్రార్ధన మనము దేవునిని గురించి ఎక్కువగా తెలుసుకొనునట్లు మరియు ఆయన హృదయమును, ఆయన చిత్తమును మరియు ఆయన మార్గములను అర్ధం చేసుకొనునట్లు సహాయపడును. ప్రార్ధన మనము ఇతరులకు పరిచర్య చేయుటకు మరియు సేవ చేయుటకు సహాయపడుతుంది మరియు వ్యక్తులు లేక బృందములుగా దేవునిని గురించి బాగుగా తెలుసుకొనునట్లు సహాయపడే ప్రత్యేక మార్గములను పంచుకొనునట్లు బోధించుటకు మనకు సహాయపడుతుంది.

రెండు సాధారణ సాధనములు – ప్రార్ధన నడక మరియు ప్రార్ధనా చక్రము అనునవి యేసు అనుచరులు వ్యక్తిగత ప్రార్ధనా జీవితమును అభివృద్ధి చేసుకొనుటకు మరియు ఇతరులకు పరిచర్య చేయుటలో విభిన్న మార్గములలో ప్రార్ధించుటను నేర్పిస్తాయి. ఈ సాధనములు విడువక ప్రార్ధించునట్లు సహాయపడుతుంది మరియు కేవలం మనకు కనపడుదానిని చూచుట ద్వారా మాత్రమే కాక ఆత్మీయ దృక్పధములో లోకమును చూచుటకు నేర్చుకోనునట్లు సహాయపడుతుంది.

వీటిని విడువక ఉపయోగిస్తూ ఉన్నట్లయితే, అవి యేసు అనుచరులు ప్రార్ధనలో వారి సామర్ధ్యమును పెంచుటకు మరియు దేవుని నుండి వినుటకు మరియు వారు వినిన దానిని పంచుకొనుటకు సహాయపడుతుంది.

**దేవుడు ఆయన విశ్వాసుల ద్వారా ఏర్పరచబడిన శరీరమును ఉపయోగించుము – మనము ఆత్మీయంగా ఎదుగుటకు – మనము దానిని సంఘము లేక యేసు అనుచరులు అని పిలుస్తాము.**

విశ్వాసుల సముహముగా మనము అనుసంధానించబడ్డాము. దేవుని వాక్యము చెప్పుచున్నదేమనగా యేసులో - మనము ఒక శరీరము యొక్క అనేక భాగములు, మరియు మనము ఒకరికి ఒకరము చెందియున్నాము. మరో మాటలో చెప్పాలంటే, మనము దేవునికి మాత్రమే అనుసంధానం చేయబడలేదు - మనము ఒకరితో ఒకరము కూడా అనుసంధానం చేయబడ్డాము.

ఒకరికి ఒకరి లోబడి యుండమని దేవుడు చెప్పి యున్నాడు. ఒకరికి ఒకరు సేవ చేయమని దేవుడు చెప్పి యున్నాడు.

మనలో ప్రతి ఒక్కరు విభిన్న బలములను కలిగి యున్నాము మరియు మనలో ప్రతి ఒక్కరు బలహీనతలను కూడా కలిగి యున్నాము. బలహీనముగా ఉన్న వారిని బలపరచుటకు దేవుడు మన బలములను ఉపయోగించమని దేవుడు ఆశిస్తున్నాడు. మరియు మనము బలహీనులముగా ఉన్నప్పుడు ఇతరులు వారి బలములను ఉపయోగించి మనకు సహాయపడునట్లు వారిని అనుమతించవలేనని దేవుడు ఆశిస్తున్నాడు.

దేవుని వాక్యము మనకు తెలియజేయుచున్నదేమనగా మనలో ప్రతి ఒక్కరికి దేవుడు ప్రత్యేక సామర్ధ్యములను ఇచ్చియున్నాడు; ఒకరికి ఒకరు సహాయపడునట్లు వాటిని ఖచ్చితముగా ఉపయోగిస్తూ దేవునికి చెందిన అనేక రకములైన ఆశీర్వాదములను ఇతరులకు అందించవలెను.

3/3వ వంతు బృందములు, లేక్క అప్పగించు బృందములు మరియు సహ్ సహాయకారులు అనే సాధారణ సాధనములు కేవలం దేవుడు చేయమని చెప్పిన దానిని చేయుట మాత్రమే కాక మనము ఇతరులతో కలిసి నేర్చుకొనిన దానిని పంచుకొనుట సహాయపడు మార్గములను కనుగొనునట్లు ప్రేమ మరియు మంచి పనులతో ఒకరినొకరు ప్రోత్సహించుకోవలెను.

***మనము ఆత్మీయముగా ఎదుగునట్లు – యేసు స్థానములో దేవుడు మన శ్రమను మరియు బాధను – త్యాగమును మరియు పోగొట్టుకొనుటను ఉపయోగించును.***

యేసును ప్రేమిస్తూ, మనమాయనకు విధేయులుగా ఉన్నప్పుడు, ప్రజలు మనల్ని బాధపెట్టినప్పుడు లేదా గాయపరచినప్పుడు మరియు లేదా మనము యేసును ప్రేమించి, ఆయనకు విధేయత చూపినప్పుడు చెడు సంగతులు జరిగేటప్పుడు, దేవుడు మన గుణ లక్షణమును పాత్రను మెరుగుపరచుటకు మరియు మనల్ని యేసు వలె మరింతగా పెంచుటకు ఆ హింసలు మరియు బాధలను వాడుకుంటాడు.

ఆయన మన గుణలక్షణమును అభివృద్ధి చేసి మన విశ్వాసమును బలపరచి పరిశుద్ధ పరచును, పరిచర్య కొరకు సిద్ధపరచి ఒక ప్రత్యేక మార్గములో బాధింపబడుతున్న ఇతరులకు సేవచేయునట్లు అనుమతిస్తాడు – ఇదంతయు మనలను చూసేవారికి మరియు మన బాధను అర్ధం చేసుకునే వారికి ఆయనను ఇతరులు స్పష్టంగా తెలుసుకునేటట్లు చేయుటలో సహాయపడుతుంది.

యేసు అనుచరులుగా మనము హింసించబడతామని దేవుడు మనకు చెబుతాడు.

యేసు చెప్పెను - ***నా నిమిత్తము జనులు మిమ్ము‌ను నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.***

3/3వ వంతు గుంపులు మరియు లెక్క అప్పగించువారి గుంపులు వంటి సాధారణ సాధనాలు యేసు యొక్క అనుచరులకు వారు అనుభవించే హింసలు మరియు బాధలను పంచుకొనే అవకాశాన్ని ఇస్తాయి.

ఈ బృందములు మీరు శిష్యులకు బోధించడానికి అవకాశాన్ని ఇస్తాయని, దేవుని వాక్యం మనము గంభీరమైన సమయం కోసం ఎదురుచూడాలని, అలాగే దేవుని ప్రేమను నమ్మడం ద్వారా ఎలా స్పందించవచ్చో మనకు బోధిస్తుంది.

లేఖనములు.

ప్రార్థన జీవితం.

శారీరక జీవితం.

హింస మరియు బాధ.

మనము దేవుని పరిపూర్ణ కుమారుడైన యేసువలె మారునట్లు మనలను ఎదిగింప చేయుటకు ఇవన్నియు మార్గములై యున్నవి.

ఈ సులభమైన సాధనములు దేవుడు మన కిచ్చిన ఈ మంచి విషయములలో కేవలం వినియోగదారులుగా ఉండుట మాత్రమే కాక నిర్మాతలుగాను మరియు పంచుకోను వారిగానూ ఉండవలెను.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) –మీ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి :

1. (ప్రార్థన, దేవుని వాక్యము మొ.) వంటి నాలుగు విశదీకరించబడిన విషయాల్లో మీరు దేనిని గురించి ఇప్పటికే అభ్యాసం చేసియున్నారు?
2. మీరు దేనిని గురించి ఖచ్చితముగా లేరు?
3. ఇతరులకు తర్ఫీదు నిచ్చుట విషయానికి వస్తే మీరెంత సిద్ధంగా ఉన్నారు?

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

## ప్రార్ధనా చక్రము

వినుట/చదువుట మరియు చర్చించుట (75 నిమిషములు)

యేసు తరచుగా తన శిష్యులకు ప్రార్ధన యొక్క ఉద్దేశ్యము, అభ్యాసము మరియు వాగ్దానములను గురించి నేర్పించాడు.

యేసు చెప్పెను- ***అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.***

యేసు తన అనుచరులతో ప్రార్ధన అనునది మనము మరల మరలా వల్లించే ప్రసంగము లేక స్వార్ధపరమైన ఆశ లేక బహిరంగ స్తుతి కాదు. ప్రార్ధనలో శక్తి ఉందని యేసు మనకు చూపించాడు ఎందుకనగా అది మనలను ప్రేమించే పరలోకపు తండ్రియైన దేవునితో ప్రత్యక్ష మరియు కొనసాగించే సంభాషణయై యున్నది.

ఏదైనా ఒక మంచి సంభాషణ వలె, ఒక మంచి ప్రార్ధన యొక్క అర్ధమేదనగా రెండు వైపులా వినుట -- మరియు మాట్లాడుట. కానీ విశ్వమును సృష్టించిన దేవునితో మాట్లాడుట బెదిరింపు అనిపిస్తుంది. మరియు వాస్తవంగా – అనేక మంది ప్రజలకు – తిరిగి మాటలు వినుట చాలా భయంగా ఉంటుంది.

శుభవార్త ఏదనగా ప్రార్ధనలో మెరుగవుటకు - మనల్ని ప్రేమించే దేవునితో మెరుగైన మరియు లోతైన సంభాషణలను కలిగి యుండవలెను - ఇది మాత్రమే సాధ్యం కాదు - ఇది ఖచ్చితంగా దేవుడు కోరుకుంటున్నది. కానీ ప్రార్ధన ఒక కొత్త భాష నేర్చుకోవడం వంటిదని అనిపిస్తే - మీరు ఎలా ఉత్తమముగా మారతారు ? సమాధానం సులభం - మీరు సాధన చేయాలి.

ప్రార్ధనను ఆచరించుటకు ప్రార్ధనా చక్రము ఒక సులభమైన సాధనము. మీయంతట మీరే చేయవచ్చును లేక ఎవరైనా అనుచరులతో కూడా దీనిని చేయవచ్చును. కేవలం 12 సులభమైన మెట్టులతో దీనిని చేయవచ్చును – ఒక్కొక్కటి 5

నిమిషములు పట్టును – ఈ ప్రార్ధనా చక్రము బైబిల్ బోధించే ఐదు మార్గములలో ప్రార్ధించే పద్ధతి ద్వారా ఈ చక్రము నడిపించబడుతుంది.  ముగింపులో మీరు ఒక గంట ప్రార్ధించ వలెను.

**విసుగక ప్రార్థించమని** బైబిల్ మనకు చెప్తుంది – మనలో అనేక మంది దానిని చేయలేరు. కానీ ఈ ప్రార్ధనా ఘడియ తరువాత – మీరు ఒక మెట్టు దగ్గరకు వస్తారు.

**ఆక్టివిటీ** (౬౦ నిమిషములు) – ప్రార్ధన చక్రమును అభ్యాసం చేయండి:

1. క్రింది అభ్యాసము ద్వారా వ్యక్తిగతముగా  ప్రార్ధన చేయుటకు తరువాత ౬౦ నిమిషముల సమయం గడపండి.
2. బృందము తిరిగి వచ్చి అనుసాధనము చేయబడుటకు సమయాన్నిపెట్టుకోండి. బృందములో ప్రతి ఒక్కరూ ప్రార్ధనలో మౌన ధ్యాన సమయమును కలిగి యుండునట్లు కొన్ని నిమిషములు కేటాయించునట్లు చూడండి మరియు ఆ తరువాత వారు వారి బృందములో కలుసుకుంటారు.




**స్తుతి**: ప్రభువు స్తుతించుట ద్వారా మీ ప్రార్ధనను ప్రారంభించండి. ఇప్పుడు మీ మనస్సులో ఉన్న వాటిని గురించి మీరు ఆయనను స్తుతించండి. గత వారములో దేవుడు మీకు చేసిన ఒక ప్రత్యేక కార్యమును బట్టి దేవునిని స్తుతించండి. మీ కుటుంబమునకు దేవుడు చూపిన మంచి తనమును బట్టి స్తుతించండి.

వేచియుండుట: దేవుని కొరకు వేచియుండుటతో సమయాన్ని గడుపుము. నిశబ్ధంగా ఉండండి మీ కొరకు ఆయన ప్రతిబింబములను కలిసి తీసుకువచ్చునట్లు అనుమతించండి.

**ఒప్పుకొనుట**: దేవునిని సంతోషపరచు ఏదైనను తెలియజేయుమని పరిశుద్దత్ముని అడగండి. తప్పు వైఖరులను తెలియజేయుమని అలాగే, కొన్ని ప్రత్యేక క్రియల్లో మీరు ప్రార్ధనలో ఒప్పుకోలు చేయని విషయాలను తెలియ జేయుమని కోరండి. మీరు శుద్ధిచేయబడునట్లు దేవుని వద్ద వాటిని ఒప్పుకోండి.

**వాక్యమును చదువుము:** కీర్తనలు, ప్రవక్తల గ్రంధములు మరియు క్రొత్త నిబంధనలో ప్రార్ధనకు సంబంధించిన వాక్య భాగములను చదువుతూ సమయాన్ని గడపండి.

**అడగండి:** మీ కొరకు మీరు విన్నపములను చేయండి.

**విజ్ఞాపన:** ఇతరుల పక్షమున విన్నపములు చేయండి.

**వాక్యముతో ప్రార్థించుము:** ప్రత్యేక వాక్య భాగములను గురించి ప్రార్ధించండి. మీ ప్రణాళికకు సంబంధించిన లేఖన పరమైన ప్రార్ధనలు అలాగే అనేక కీర్తనలను ఉచ్చరించుచు ప్రార్థించండి.

**వందనములు:** మీ జీవితములో సంభవించిన విషయాల పరంగా, మీ కుటుంబ పరంగా, మరియు సంఘ పరంగా దేవునిని స్తుతించండి.

**పాడుట:** స్తుతి లేక ఆరాధనా కీర్తనలు లేక పాటలు లేక ఆత్మీయ గీతములను పాడండి.

**ధ్యానించుట:** దేవుడు మీతో మాట్లాడునట్లు అడగండి. ఆయన మీతో మాట్లాడిన వాటిని వ్రాయునట్లు ఒక పెన్ను మరియు పేపరు తీసుకోండి.

**వినుట:** మీరు చదివిన విషయములను, మీరు ప్రార్ధించిన విషయములను మరియు మీరు పాడిన విషయములను కలుపుటలో సమయాన్ని గడపండి మరియు దేవుడు మీతో మాట్లాడునట్లు వాటన్నిటిని ఎలా కలిపి తీసుకువచ్చునో చూడండి.

**స్తుతి:** మీరు ఆయనతో గడిపవలసిన సమయమును మరియు ఆయన మీకిచ్చిన ప్రభావములను గురించి ప్రభువును స్తుతించండి. ఆయన మహిమాయుక్తమైన గుణలక్షణములను గురించి ఆయనను స్తుతించుము.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను గురించి మీ బృందముతో చర్చించండి:

1. ఒక గంట సేపు ప్రార్ధనలో సమయమును గడుపుటకు మీ స్పందన ఏమిటి?
2. మీరెలా భావిస్తున్నారు?
3. మీరు దేనినైన నేర్చుకొనుట లేక వినియున్నారా? అలా అయితే, ఏమిటి?
4. మీరు ఇటువంటి ప్రార్ధనను మీ జీవితంలో భాగముగా చేసుకొనినట్లైతే మీ జీవితం ఎలా ఉంటుంది?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

## 100 ప్రజల జాబితా

వినుట / చదువుట మరియు పాల్గొనుట (35 నిమిషములు)

యేసు చెప్పెను – మీరు వెళ్లి శిష్యులనుగా చేయుడి… మరియు ఆయన అనుచరులు ఆ విధముగా చేసియున్నారు.

వారు వారి కుటుంబముల లోనికి వెళ్లియున్నారు. వారు తమ స్నేహితుల వద్దకు వెళ్లియున్నారు. పట్టణములో వారికి తెలిసిన వారి యొద్దకు వెళ్లియున్నారు. వారితో పని చేసే వ్యక్తుల వద్దకు వెళ్లియున్నారు. వారు వెళ్లారు.

యేసు "వెళ్ళుడి" అని చెప్పిన వెంటనే వారు విధేయత చూపియున్నారు. మరియు దేవుని కుటుంబము ఎదుగుతూ ఉన్నది.

దేవుడు మనకు ఇప్పటికే సంబంధాలను ఇచ్చి యున్నాడు గనుక "మీరు వెళ్లి శిష్యులనుగా చేయవలసిన అవసరత ఉన్నది." ఆ సంబంధలేవనగా, మన కుటుంబము, స్నేహితులు, పొరుగువారు, సహపనివారు మరియు సహ విద్యార్ధులు – మన జీవితాల్లో మనము ఎరిగిన ప్రజలు మరియు మనము ఇప్పుడే కలిసిన ప్రజలు. ప్రజలతో నమ్మకముగా ఉండుట ద్వారా దేవుడు ఇప్పటికే శిష్యులను అభివృద్ధి చేయుటలో మొదటి మెట్టును మన జీవితములో పెట్టి యున్నాడు. దానిని ఒక జాబితా తయారు చేయుటతో ప్రారంభించవచ్చును.

**ఆక్టివిటీ (30 నిమిషములు)** – క్రింద ఇవ్వబడిన పత్రమును ఉపయోగించుట ద్వారా బృందములో ప్రతి ఒక్కరూ వారి సంబంధముల జాబితాను పూర్తి చేయుటకు తరువాత 30 నిమిషములు తీసుకోండి.

ప్రతి వరుస మీద పేరు వ్రాసి ఆ తరువాత శిష్యుడు (మీరు విశ్వసించే వారు ఇప్పటికే యేసు అనుచరుడు) అవిశ్వాసి (మీరు విశ్వసించే వ్యక్తి యేసును నమ్మకపోవచ్చు) లేక అపరిచిత వ్యక్తి అని వారి ఆత్మీయ స్థితిని వ్రాయండి.

ఎవరైనా తమ జాబితాను తయారు చేయక ముందు సమయం అయిపోయినట్లైతే వారు ఆ తరువాత దానిని చేయవచ్చును.

జ్ఞాపకముంచుకోండి – మీ 100 జాబితాలోని ప్రజల చిట్టాలో వారిని ఎలా సంప్రదించాలి మరియు మీరు వారితో సుధీర్ఘకాల మరియు కొనసాగే అనుసంధానమును కలిగియుండవలెను.

## శుభాకంక్షలు! మీరు తరగతి 2 ను పూర్తి చేసియున్నారు!

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుము

మీరు “అవిశ్వాసి” లేక “అపరిచితుడు” అని గుర్తించారో వారిలో మీ 100 మంది జాబితా ఉంది ఐదుగురిని ఎన్నుకొని ఈ వారము ప్రార్థించుటకు సమయాన్ని వెచ్చించండి.

## పంచుకొనుము

100 సాధనముల జాబితాను ఎవరితో మీరు పంచుకొనవలేనని దేవుడు కోరుతున్నాడో తెలియజేయమని ఆయనను అడగండి. తరువాత తరగతికి ముందు  మీరు వెళ్లి దేవుని కొరకు ప్రజలను పట్టుకొనుటకు ముందు మీ బృందముతో ఈ వ్యక్తి పేరును పంచుకొనండి.

## ప్రార్థించుము

మీరు దేవునికి విధేయులుగా ఉండుటకు సహాయపడునట్లు మరియు మీలో మరియు మీ చుట్టూ ఉన్న వారిలో ఆయన పని చేయునట్లు మీరు ఆయనను ఆహ్వానించుటకు సహాయపడునట్లు ప్రార్థించండి!

## 100 ప్రజల జాబితా

1. జాన్ డో ____ ________________ • శిష్యుడు • అవిశ్వాసి • అపరిచితుడు
1. ________________________ • శిష్యుడు • అవిశ్వాసి • అపరిచితుడు
2. ________________________ • శిష్యుడు • అవిశ్వాసి • అపరిచితుడు
**ఆక్టివిటీ** (10 నిమిషములు) – మీ బృందముతో కలిసి ప్రభురాత్రి భోజనమును వేడుక జరుపుకొనుటకు తరువాత 10 నిమిషములు గడపండి.

# శుభాకాంక్షలు! మీరు తరగతి 4 ను పూర్తి చేసియున్నారు.

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుము

మీరు “అవిశ్వాసి” లేక “అపరిచితుడు” అని గుర్తించారో వారిలో మీ 100 మంది జాబితా ఉంది ఐదుగురిని ఎన్నుకొని ఈ వారము ప్రార్థించుటకు సమయాన్ని వెచ్చించండి.

## పంచుకొనుము

100 సాధనముల జాబితాను ఎవరితో మీరు పంచుకొనవలేనని దేవుడు కోరుతున్నాడో తెలియజేయమని ఆయనను అడగండి. తరువాత తరగతికి ముందు  మీరు వెళ్లి దేవుని కొరకు ప్రజలను పట్టుకొనుటకు ముందు మీ బృందముతో ఈ వ్యక్తి పేరును పంచుకొనండి.

## ప్రార్థించుము

మీరు దేవునికి విధేయులుగా ఉండుటకు సహాయపడునట్లు మరియు మీలో మరియు మీ చుట్టూ ఉన్న వారిలో ఆయన పని చేయునట్లు మీరు ఆయనను ఆహ్వానించుటకు సహాయపడునట్లు ప్రార్థించండి!

# తరగతి 05

ఈ తరగతిలో మన పొరుగు వారిని యేసు వద్దకు నడిపించుటకు సిద్ధపడుటకు ప్రార్ధన నడక ఒక శక్తివంతమైన మార్గమని మనము నేర్చుకుంటాము మరియు తద్వారా మన మార్గములో నూతన శిష్యులను కలుసుకొనుటకు మనకు సహాయ పడుతుంది.

---

## సిద్ధపడుట

ప్రారంభించుటకు ముందు సిద్ధపడుటకు కొంత సమయం తీసుకుందాము. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు విధాలుగా సవాలు చేయబడ్డారు:

1. మీరు "అవిశ్వాసి" లేక "అపరిచితుడు" అని ముద్రవేసిన 100 మంది జాబితాలో నుండి ఐదుగురిని ఎన్నుకొని వారి కొరకు ప్రార్థించండి.
2. 3-నిమిషముల సాక్ష్యపు సాధనముతో మీరు ఒకరికి తర్ఫీదునివ్వాలని ప్రోత్సహించబడుతున్నారు. ఈ వారము మీ బృందము ఎలా పని చేసిందో తెలుసుకొనుటకు కొన్ని నిమిషములు తీసుకోండి.

## ప్రార్థించుట

ఫలితములను గురించి ప్రార్థించి దేవునికి వందనాలు తెలపండి మరియు మీ సహవాసములో మిమ్ముకు నడిపించునట్లు పరిశుద్ధాత్మ దేవునిని ఆహ్వానించండి.

---

## ప్రార్థనా నడక

*వినుట / చదువుట (5 నిమిషములు)*

దేవుని వాక్యము మనకు సెలవిచ్చునదేమనగా, ***"మనము సంపూర్ణభక్తియు మాన్యతయు కలిగి, నెమ్మది గాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము, అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరికొరకును రాజులకొరకును అధికారులందరికొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను."***

ప్రార్థన నడక అనునది ఇతరుల కొరకు ప్రార్థించుమని దేవుడిచ్చిన ఆజ్ఞకు సులభముగా పాటించుటయే. ఇది కేవలము నడుస్తూ దేవునికి ప్రార్థించుటయే. మీరు కళ్ళు మూసుకొని తల వంచుట కంటే మన చుట్టూ ఉన్న అవసరతల వైపు చూస్తూ ఈ పరిస్థితులలో దేవునిని పని చేయమని మన హృదయములను ఆయన వైపు వంచవలెను.

మీరు చిన్న గుంపులుగా లేక ఇద్దరు లేక ముగ్గురు లేక మీరు ఒంటరిగా కూడా ప్రార్థన నడక చేయవచ్చు.

మీరు బృందముగా వెళ్ళినట్లైతే – ప్రతి ఒక్కరూ దేనిని చూస్తున్నారో మరియు దేవుడు వారి హృదయాల్లో దేనినైతే ఉంచి యున్నాడో దానిని గురించి గొంతెత్తి ప్రార్థించండి, దేవునితో మాట్లాడండి. మీరు ఒక్కరే వెళ్ళినట్లైతే – ఒంటరిగా ఉన్నప్పుడు నిశ్శబ్ధముగా ప్రార్థించండి లేక ఎవరైనా మార్గములో కలిసినట్లైతే వారితో కలిసి గొంతెత్తి ప్రార్థించండి.

మీ ప్రార్థన నడకలో మీరు తెలుసుకొనవలసిన నాలుగు మార్గములు:

**పర్యవేక్షణ** – మీరేమీ చూస్తున్నారు? ఒకవేళ మీరు దారిలో పిల్లల ఆట వస్తువును చూసినట్లైతే, మీరు పొరుగువారి పిల్లలను గురించి ఆ పరిసరాల్లో నివసించే కుటుంబములు లేక పాఠశాలలను గురించి ప్రార్థించండి.

**పరిశోధన** – మీరేమి తెలుసుకున్నారు? మీరు ఆ పరిసరాలను గురించి తెలుసుకొనినట్లైతే, ఆ ప్రదేశము హాని లేక అన్యాయము గురించి బాధపడుతుంటే అక్కడ నివసించే ప్రజలను గురించి మీరు తెలుసుకొనియుంటారు. ఈ విషయాలను గురించి ప్రార్థించండి మరియు పని చేయండి.

**ప్రత్యక్షత** - పరిశుద్ధాత్మ మీ హృదయాన్ని పీడించగలడు లేదా ప్రార్థన యొక్క ప్రత్యేక అవసరాన్ని లేదా ఏయే విషయాల్లో దేవునిని ప్రార్థించాలో మీ మనస్సుకు గురుతు చేస్తాడు. వినండి - మరియు ప్రార్థించండి!!

**లేఖనము** – దేవుని వాక్యములోని కొన్ని భాగములను చదివే ఉంటారు కాబట్టి మీ ప్రార్థన నడకలో లేక మీరు నడుస్తుండగా మీ మనస్సుకు పరిశుద్ధాత్మ దేవుడు వాటిని జ్ఞాపకం చేసి యుండవచ్చును. ఆ వాక్య భాగమును గురించి ప్రార్థించండి మరియు ఆ ప్రదేశములోని ప్రజలలో ప్రభావితం చేయబడునట్లు ప్రార్థించండి.

మీ ప్రార్థనా నడకలో మీరు దృష్టిని ఉంచవలసిన ఐదు విషయాలు:

**ప్రభుత్వము** – ప్రభుత్వ కార్యాలయాలు అనగా కోర్టులు, కమిషన్ భవనాలు లేక న్యాయవాద కార్యాలయముల వంటి వాటిని గురించి ప్రార్థించండి. భద్రత విషయముల కొరకు, న్యాయము కొరకు మరియు దైవిక జ్ఞానము మరియు వారి నాయకుల కొరకు ప్రార్థించుము.

**వ్యాపారము మరియు ఆర్థికము** – ఆర్థిక జిల్లాలు లేక విక్రయ శాలల ప్రదేశముల వంటి వ్యాపార రంగ కేంద్రముల కొరకు చూడండి. నీతితో పెట్టుబడి పెట్టునట్లు మరియు వనరులను మంచి గృహనిర్వాహకులుగా వాడునట్లు ప్రార్థించండి. ఆర్థిక పరమైన న్యాయము మరియు అవకాశములు మరియు దయార్థ మరియు దైవికపరమైన ఇచ్చువారిగా ఉండునట్లు ప్రార్థించండి.

**విద్య** – విద్యా పరమైన సంస్థలైన పాఠశాలలు మరియు అధికారిక భవనాలు, వొకేషనల్ ట్రెనింగ్ కేంద్రాలు, సామాజిక కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలను దృష్టిలో పెట్టుకొని వాటి కొరకు ప్రార్థించండి. దేవుని సత్యమును బోధిస్తూ వారి విద్యార్థుల మనస్సులను భద్రపరచే న్యాయవంతులైన విద్యావంతుల కొరకు ప్రార్థించండి. ప్రతి అబద్ధమును మరియు **కలవరమును కలుగ జేసె ప్రతి ప్రయత్నములో దేవుడు పని చేయునట్లు ప్రార్థించండి. ఈ స్థలములలోనికి పని చేయుటకు మరియు నడిపించుటకు జ్ఞానవంతులైన పౌరులను పంపించునట్లు ప్రార్థించండి.**

**సమాచారము** – సమాచార కేంద్రములైన రేడియో స్టేషన్లు, టీవి స్టేషన్లు మరియు వార్తా పత్రికా ప్రచురణ కార్యాలయముల కొరకు ప్రార్థించండి. దేవుని కథ మరియు ఆయన అనుచరుల సాక్ష్యములు పట్టణమంతయు మరియు ప్రపంచమంతయు ప్రకటించబడునట్లు ప్రార్థించండి. ఆయన మాధ్యమం ద్వారా ఆయన సమాచారము వేల మందికి అంతటా ప్రకటించబడునట్లు మరియు ప్రతి ఒక్కరూ దేవుని పనిని చూచునట్లు ప్రార్థించండి.

**ఆత్మీయత** – ఆత్మీయ స్థలాలైన చర్చి భవనాలు, మసీదులు, లేక దేవాలయాలను వెదకి ప్రార్థించండి. ఆత్మీయత వెదికే ప్రతి ఒక్కరూ యేసులో శాంతిని మరియు ఆదరణను పొందునట్లు మరియు ఎటువంటి తప్పుడు మతంతో కలవర పడకుండునట్లు వారి కొరకు ప్రార్థించండి.

## బ్లెస్ (B.L.E.S.S.) ప్రార్థన The B.L.E.S.S. Prayer

*చదువుట మరియు అభ్యాసం చేయుట (20 నిమిషములు)*

చివరగా, మీ ప్రార్థన నడకలో మీరు కలుసుకునే వారి కొరకు ప్రార్థించే అయిదు మార్గములు:

మీరు నడుస్తూ ప్రార్థించుచుండగా, అవకాశముల కొరకు వేచియుండి మార్గములో మీరు కలుసుకునే వ్యక్తులు లేక బృందముల కొరకు ప్రార్థించునట్లు పరిశుద్ధాత్మ దేవుడు ఇచ్చే నడిపింపును పొందుకోండి.

మేము ఈ సమాజమును గురించి ప్రార్థించుచున్నాము, దీని గురించి ఏదైనా ప్రత్యేకమైన ప్రార్థన అవసరత ఉన్నదా అని మనము చెప్పవచ్చును. లేక మేము ఈ ప్రదేశమును గురించి ప్రార్థించుచున్నము, మేము దేని గురించైనా ప్రత్యేకముగా ప్రార్థించ వలెనా? అని అడగవచ్చును. వారి స్పందనలను వినిన తరువాత వారి స్వంత అవసరతలను గురించి అడగవచ్చును. వారు పంచు కొనుచుండగా వారి కొరకు అక్కడే ప్రార్థించ వచ్చును. వారు ప్రభువు నడిపించు చుండగా ఇతర అవసరతలను గురించి కూడా ప్రార్థించ వచ్చును.

**మీరు ప్రార్థించుటకు అవసరమైన ఐదు విభిన్న మార్గములను జ్ఞాపక ముంచుకొనుటకు సహాయపడునట్లు B.L.E.S.S. అను మాటను ఉపయోగించండి:**

- శరీరము (ఆరోగ్యము)
- పని (ఉద్యోగము మరియు ఆర్థిక పరిస్థితులు)
- ఉద్రేక పరమైన (ధైర్యము)
- సాంఘికపరమైన (సంబంధములు)
- ఆత్మీయ (దేవునిని గురించి ఎక్కువగా తెలుసుకొనుట మరియు ప్రేమించుట)

అనేక విషయాల్లో, మీరు ప్రార్థించుటకు చాలినంత శ్రద్ధ చూపినట్లైతే ప్రజలు కృతజ్ఞత కలిగియుంటారు.

ఒకవేళ ఆ వ్యక్తి క్రైస్తవేతరుడైనట్లైతే, మీరు ప్రార్థన ద్వారా వారితో ఆత్మీయ సంభాషణ చేయుటకు మరియు మీ సాక్ష్యము లేక దేవుని కథను పంచుకొనుటకు మార్గము తెరవబడవచ్చును. మీరు వారిని బైబిల్ అధ్యయనంలో భాగముగా ఆహ్వానించి వీలైతే వారి గృహములో కూడా ఒక అధ్యయన కార్యక్రమమును జరిపించ వచ్చును.

ఒకవేళ ఆ వ్యక్తి క్రైస్తవుడైనట్లైతే మీ ప్రార్థన నడకలో వారిని మీరు ఆహ్వానించవచ్చును లేక వారు ఎలా ప్రార్థన నడకను చేయగలరనే విషయమును వారికి నేర్పించండి మరియు ప్రభావితం చేయు ప్రదేశములను ప్రార్థించుటకు సాధారణ మెట్లు నేర్పించండి లేక దేవుని కుటుంబములో ఎదుగునట్లు సహాయపడండి.

**ఆక్టివిటీ** (15 నిమిషములు) – ఇద్దరు లేక ముగ్గురు కలిసి బృందములుగా కూడుకొని తరువాత 15 నిమిషములు బ్లెస్ (B.L.E.S.S.) ప్రార్థనను అభ్యసించండి. ఒకరికొరకు ఐదు విధాలైన ప్రార్థనలను చేయుటకు అభ్యాసం చేయండి మరియు B.L.E.S.S. ప్రార్థన యొక్క ఉపయోగమును ఇతరులు అర్థం చేసుకొనునట్లు ఇతరులకు మీరు తర్ఫీదు నివ్వండి.

---

## ప్రార్థనా నడకను అభ్యాసం చేయుట

*అభ్యాసం (60 – 90 నిమిషములు)*

**ఆక్టివిటీ** – ( 60 – 90 నిమిషములు ) – ఇద్దరు లేక ముగ్గురుగా కలిసి బృందములుగా విడిపోయి ప్రార్థనా నడకను అభ్యసించుటకు సమాజములోనికి వెళ్ళండి. మీరు ప్రస్తుతమున్న తరగతిలో నుండి బయటికి వెళ్ళి ప్రార్థించుట లేక ఒక గమ్యమును ఎన్నుకొని ప్రార్థించుటయే. దేవుడు నడిపించినట్లుగా మీరు ప్రణాళిక వేసి ఈ ఆక్టివిటీ లో 60 - 90 నిమిషములు సమయాన్ని గడపండి.

### శుభాకాంక్షలు! మీరు తరగతి 5 ను పూర్తి చేసియున్నారు.

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుము

ఒంటరిగానైనా లేక చిన్న గుంపుతో కలిసైనా ఈ వారం కనీసం ఒక్కసారైనా ప్రార్థన నడకలో ప్రార్థించుటకు సమయాన్ని వెచ్చించండి.

## పంచుకొనుము

మీ బృందము మరలా కలుసుకొనుటకు ముందు ప్రార్థనా నడక సాధనమును గురించి దేవుడు మిమ్మల్ని ఎవరితో పంచుకోమని కోరుతున్నాడో అడుగుటకు దేవునితో సమయాన్ని గడపండి.

# ప్రార్థించుము

మీరు మీ ప్రార్థన నడకకు వెళ్ళేముందు, మీ సమయాన్ని ముగించుటకు మీ బృందముతో కలిసి ఖచ్చితముగా ప్రార్థించాలని గుర్తుంచుకోండి. మనతో సహా నశించిన వారిని మరియు అల్పులను కూడా ప్రేమిస్తున్నాడు గనుక దేవుని ప్రేమను బట్టి ఆయనకు ధన్యవాదాలు! దేవుని పని కొరకు సిద్ధంగా ఉండునట్లు మీ నడక సమయంలో మీ హృదయాన్ని మరియు మీరు కలుసుకునే వారి హృదయాన్ని సిద్ధం చేయమని ఆయనను అడగండి.

# తరగతి 06

ఈ తరగతిలో అనేక సంవత్సరాలు జ్ఞానము కలిగి తర్ఫీదు పొంది విధేయత లేనివారి కంటే - నూతన వ్యక్తులైనప్పటికీ దేవుడు నమ్మకమైన అనుచరులను ఎలా వాడుకుంటాడనే విషయాన్ని మనము నేర్చుకుంటాము. మరియు మొదటి సారి వారిని కలిసే మార్గములో వారిని చూసినప్పుడు వారు వడిగా వృద్ధి చెందుటను మనము చూస్తాము.

---

## సిద్ధపడుట (Check-In)

ప్రారంభించుటకు ముందు సిద్ధపడుటకు కొంత సమయం తీసుకుందాము. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు విధాలుగా సవాలు చేయబడ్డారు:

1. మీరు ప్రార్థన నడకలో కొంత సమయం గడపాలని మీకు చెప్పబడింది.
2. మీరు ప్రార్థన నడక సాధనమును గురించి మరియొకరితో పంచుకొనవలేనని ప్రోత్సహించాబద్దరు.

ఈ వారము మీ బృందము ఎలా పని చేసిందో తెలుసుకొనుటకు కొన్ని నిమిషములు తీసుకోండి.

## ప్రార్థించుట

ఫలితములను గురించి ప్రార్థించి దేవునికి వందనములు తెలపండి మరియు మీ సహవాసములో మిమ్మును నడిపించునట్లు పరిశుద్ధాత్మ దేవునిని ఆహ్వానించండి.

---

## నమ్మకత్వము

*వినుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)*

యేసు చెప్పెను – *కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధి మంతుని పోలియుండును.*

సంఘములో ఈరోజు అనేక సమస్యలను కలిగిస్తున్న రెండు ఆలోచనలు ఉన్నాయి.

మొదటి ఆలోచన ఎదనగా ఒక వ్యక్తి యొక్క ఆత్మీయ పరిపక్వత అనునది వారు దేవుని వాక్యమును గురించి వారు కలిగియున్న జ్ఞానముతో అనుసందానం చేయబడియుంటుంది. వారు యదార్ధమైన నమ్మకం – లేదా విశ్వసనీయత, లేదా సాంప్రదాయం – అనునది ఒకరి విశ్వాసం యొక్క మంచి కొలత.

రెండోది, ఎవరైనా నడిపించుటకు అవసరమైన సామర్ధ్యం, ఎదనగా వారు పరిచర్యను ప్రారంభించడానికి ముందు "పూర్తి శిక్షణ" అవసరం. పూర్తి జ్ఞానం కలిగియున్నట్లైతే – వారు సేవ చేయుట అవసరమైన ఒకరి సామర్ధ్యం యొక్క మంచి కొలత.

మొదటి ఆలోచనతో సమస్య – సాంప్రదాయ - లేదా "సరైన నమ్మకం" మీద ఆధారపడుట అనేది సాతానుకు, ఏ మానవుని కంటే ఎక్కువ లేఖనమును తెలుసు అని చెప్పవచ్చు. దేవుని వాక్యము చెప్తుంది - ఒకే దేవుడు ఉన్నాడని మీరు నమ్ముతున్నారు. మంచిది! దయ్యాలు కూడా నమ్ముతాయి – భయపడతాయి.

ఒకరి ఆధ్యాత్మిక పరిపక్వత యొక్క మెరుగైన కొలత ORTHOPRAXY - "సరైన అభ్యాసం".

మనకు తెలిసిన దానిపై ఆధారపడి పరిపక్వతని అంచనా వేయడం కంటే మనం శ్రద్ధ వహించడం మరియు భాగస్వామ్యంలో మరింత విశ్వాసం ఉండాలి.

రెండవ ఆలోచనతో సమస్య ఏదనగా ఒకరు నడిపించుటకు ముందు ఎవరైనా పూర్తిగా శిక్షణ పొందాలి, ఎవ్వరూ పూర్తిగా శిక్షణ పొందలేరు. రాజ్యంలో అత్యంత ప్రాముఖ్యమైన పనిని నేర్చుకోవడంలో చాలామంది యౌవనులైన నాయకులను పంపించుటను యేసు రూపొందించాడు.

దేవుని వాక్యమిలా సెలవిస్తుంది - ***ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకును, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుటకును, వారికి అధికార మిచ్చెను.***

యేసు రక్షకుడని పేతురు తన విశ్వాసమును ప్రకటించక మునుపు ఈ మనుష్యులు పంపబడ్డారు – ఇది విశ్వాసములో మొదటి మెట్టుగా పరిగణించ బడుతుంది. పంపిన తరువాత కూడా యేసు పేతురు చేసిన పొరపాటులను బట్టి అనేక సార్లు గద్దించాడు మరియు అయినప్పటికీ పేతురు యేసును పూర్తిగా తెలియదని బొంకాడు. ఇతర శిష్యులు తమలో ఎవరు గొప్పవారని మరియు దేవుని రాజ్యంలో ఎవరు ఎటువంటి పాత్రను పోషిస్తారు అనే విషయాలను గురించి చర్చించారు.

వారు ఇంకనూ ఎంతో నేర్చుకొనవలసి యున్నది కానీ వారు ఇప్పటికే తెలుసుకున్న దాని నుండి వారితో పని జరిగించాలని ఆశ పడుతున్నాడు.

నమ్మకత్వము – జ్ఞానము కంటే ఎక్కువైనది – అనగా ఎవరైనా యేసును అనుసరించుట ప్రారంభించగానే చేయగలిగినది.

నమ్మకత్వము – తర్ఫీదు కంటే ఎక్కువ – అనగా మనకే ఏదైతే ఇవ్వబడి యున్నదో దానితో కొలవబడేది.

మనం విన్న దానికి విధేయులమై దానిని ఇతరులతో పంచుకొనినట్లైతే మనము నమ్మకమైన వారము. మనము విని దానికి విధేయత చూపుటకు మరియు పంచుకొనుటకు నిరాకరించినట్లైతే మనము నమ్మకమైన వారము కాదు.

మనము శిష్యులను అధికం చేయుచుండగా, మనము సరియైన విషయాలను గురించి కొలత కొలుస్తున్నామని నిశ్చయతను కలిగి యుండండి.

**ఆక్టివిటీ** (12 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో చర్చించండి:

మీరు ఇప్పటికే తెలుసుకొనియున్న దేవుని ఆజ్ఞలను గురించి ఆలోచించండి. వాటికి విధేయత చూపుటకు మరియు పంచుకొనుటకు మీరు ఎంత నమ్మకముగా ఉంటారు?

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

## 3/3 బృందముల ఫార్మాట్

వినుట / చదువుట మరియు అభ్యాసం చేయుట (15 నిమిషములు)

యేసు చెప్పెను – *"ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను."*

అది చాలా శక్తివంతమైన వాగ్ధానం మరియు యేసు యొక్క ప్రతి అనుచరుడు దాని ప్రయోజనమును పొందుకుంటారు. కానీ మీరు బృందముగా కలిసినప్పుడు మీ సమయమును ఎలా గడుపుతారు?

ఒక 3/3 బృందము వారి సమయమును మూడు భాగములుగా విడిపోతారు కాబట్టి యేసు ఆజ్ఞాపించిన ఆజ్ఞలలో ప్రాముఖ్యమైన వాటికి విధేయత చూపుటలో వారు సమయాన్ని గడుపుతారు.

ఇక్కడ ఇది ఇలా పని చేస్తుంది.

**వెనక్కి తిరిగి చూడండి** (మీ సమయంలో 1/3 వ భాగం)

**శ్రద్ధ మరియు ప్రార్ధన:** ప్రతి ఒక్కరూ వారు దేని గురించి కృతజ్ఞత తెలపాలని ఆశిస్తున్నారో దానిని పంచుకొనుటకు సమయాము తీసుకోండి. తరువాత ప్రతి ఒక్కరూ తాము ఏ విశయంలో కష్టపడుతున్నారో దానిని పంచుకొననివ్వండి. ప్రతి ఒక్కరూ పంచుకొనిన దానిని గురించి ప్రార్ధించుటకు వారికి సమయాన్నివ్వండి. ఒకవేళ ఎవరైనా వారు కష్టపడే విషయంలో ఎక్కువ దృష్టిని నిలపవలసి వస్తే, ఆ విషయంలో సహాయపడునట్లు కాసేపు ఆగండి.

**దర్శనం:** అందరూ కలిసి పాటలు పాడునట్లు ప్రేమించు దేవుడు, ఇతరులతో యేసును గురించి పంచుకొనుట, క్రొత్త బృందములను ప్రారంభించుట మరియు ఇతరులు కూడా దీనినే చేయుటకు సహాయపడుట వంటి మూలములతో క్రొత్త పాటలు ఎదురుగా కట్టండి. ప్రత్యామ్నాయంగా ఈ శీర్షికలను గురించిన సమాచారాన్నందించే బైబైల్ భాగములను ప్రజలు పంచుకొనవలెను.

**లోపలికి వెళ్ళుట:** గత వారము వారు చేసిన సమర్పణల నుండి ప్రతి ఒక్కరు వాటిని పంచుకొనునట్లు చేయవలెను:

1. మీరు నేర్చుకొనిన దానిని మీరు ఎలా విధేయత చూపియున్నారు?
2. మీరు నేర్చుకున్న దానిని గురించి మీకెవరు తర్ఫీదునిచ్చారు?
3. మీరు మీ సాక్ష్యమును లేక దేవుని కథను ఎవరితో పంచుకున్నారు?

ఒకవేళ వారు సమర్పణల ద్వారా అనుసరించుటకు మర్చిపోయినా లేక ఆ విధంగా చేయుటకు అవకాశము రాకపోయినా గత వారములోని సమర్పణలను ఈ వారములో కలుపుకొన వచ్చును.

ఒకవేళ ఒకరు దేవుని నుండి వినిన దానిని సులభంగా తృణీకరించినట్లైతే అది సంఘు క్రమశిక్షణా విషయంగా పరిగణించ బడుతుంది.

**పైకి చూడండి** ( మీ సమయంలో 1/3 వ వంతు)

**ప్రార్థించుట:** దేవునితో కొద్దిగా మరియు క్లుప్తంగా మాట్లాడండి. ఈ వాక్య భాగమును గురించి దేవుడు మీకు బోధించుమని అడగండి.

చదివండి మరియు చర్చించండి: ఈ వారపు వాక్య భాగమును చదవండి. ఈ క్రింది ప్రశ్నలను గురించి చర్చించండి:

1. ఈ వాక్య భాగములో ఏదైనా నీవు ఇష్టపడ్డావా?
2. ఈ వాక్య భాగమును దేనిని అర్థం చేసుకొనుటకు కష్టంగా లేక సవాలుగా భావిస్తున్నారు?

ఈ వారపు వాక్యభాగమును తిరిగి చదవండి.

3. ఈ వాక్య భాగములోని ప్రజలను గురించి మనమేమీ నేర్చుకొనగలము?
4. ఈ వాక్య భాగములో దేవుని గురించి మనమేమీ నేర్చుకొనగలము?

ముందుకు చూడండి (మీ సమయంలో 1/3 వ వంతు)

విధేయత. తర్ఫీదు. పంచుకొనుట: నిశ్శబ్ద ప్రార్థనలో కనీసం 5 నిమిషములు తీసుకోండి. ఈ ప్రశ్నలకు ఎలా జవాబివ్వాలో పరిశుద్ధాత్మని మార్గము చూపుమని అడుగునట్లు బృందాములో ప్రతి ఒక్కరికీ చెప్పండి , ఆ తరువాత సమర్పణలు తీసుకోండి.

ప్రతి ఒక్కరూ ఈ సమర్పణలను వ్రాయవలెను మరియు వారు జ్ఞానయుక్తముగా ప్రజల కొరకు ప్రార్థించి వారు లెక్క అప్పగించు వారుగా ఉంటారు. వారు ప్రతి వారము ప్రతి ప్రశ్నకు సంబంధించిన దానిని వినక పోవచ్చు.

వారు పంచుకొనిన స్పందన దేవుని వద్ద నుండి రాలేదని గ్రహించిన యెడల వారు గమనించవలెను కానీ, ఇటువంటి పరిస్థితిలో లెక్క అప్పగించుటలో ఈ ఆలోచన సమంజసమని వారు ఆలోచించవచ్చును.

5. నేను ఈ వాక్య భాగమును ఎలా అన్వయించుకొని విధేయత చూపగలను?
6. ఈ వాక్యభాగమును గురించి నేను ఎవరికి తర్ఫీదునిచ్చి వారితో పంచుకోగలను?
7. ఈ వారములో నేను దేవుని కథను ఎవరితో పంచుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు?

**అభ్యసించుట:** ఇద్దరు లేక ముగ్గురు గల బృందములలో 5, 6 లేక 7 ప్రశ్నలలో మీరు అభ్యసించుటకు ఏమి సమర్పించుకున్నారు? ఉదాహరణకు కష్టమైన చర్చలకు సంబంచిన పాత్రను పోషించుట లేక శోధనను ఎదుర్కొనుట; ఈ రోజు బోధించబడిన వాక్యభాగమును  ఆచరించుట లేక సువార్తను పంచుకొనుటకు అభ్యసించుట.

**దేవునితో మాట్లాడుట:** అదే గుంపులలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగతముగా ప్రార్థించండి. ఈ వారము యేసు గురించి వినేవారి హృదయాలను సిద్ధపరచమని దేవునిని అడగండి. మీ కట్టుబాట్లకు విధేయత చూపే బలం మరియు జ్ఞానాన్ని మీకు ఇవ్వాలని ఆయనను అడగండి.  ఈ కూడిక ముగించ బడింది.

ప్రతి ఒక్కరూ ముగించిన తరువాత ప్రభు రాత్రి భోజనమును లేక భోజనమును అందరూ కలిసి  పంచుకోండి.

**గమనిక:** మార్గదర్శక పుస్తకములోని అపెండిక్స్ లో 3/3 బృందములు అధ్యయనం చేయదగిన వాక్య భాగముల శ్రేణి కలవు.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి:

1. గతములో మీరు ఒక భాగముగా ఉన్న (లేక మీరు విని యున్న) 3/3 బృందము లేక ఒక బైబిల్ అధ్యయనం లేక చిన్న గుంపుల మధ్య ఏవైనా తేడాలను గమనించారా? అలా అయితే ఆ తేడాలు బృందమును ఎలా ప్రభావితం చేసాయి?
2. 3/3 బృందము ఒక సాధారణ సంఘముగా గుర్తించవచ్చా? ఎందుకు మరియు ఎందుకు కాదు?

________________________________________________________________________________

________________________________________________________________________________

________________________________________________________________________________

________________________________________________________________________________

________________________________________________________________________________

# 3/3 బృందముల ఫార్మాట్ ను అభ్యాసం చేయండి

80 నిమిషములు వీక్షించండి

**ఆక్టివిటీ** (90 నిమిషములు) – మీ బృందమంతయు తరువాత 90 నిమిషములు 19-20 పేజీల్లో 3/3 బృందముల ఫార్మాట్ పద్ధతిని అభ్యసించండి.

3/3 బృందము యేసు యొక్క అనుచరులు కలుసుకొనుటకు, ప్రార్థించుటకు, నేర్చుకొనుటకు, సహవాసము కలిగి యుండటము మరియు నేర్చుకొనిన దానికి విధేయత చూపుటకు మరియు పంచుకొనుటను అభ్యాసం చేయుటకు

ఒక మార్గమై యున్నది.  ఈ విధంగా 3/3 బృందము ఒక చిన్న గుంపు మాత్రమే కాదు కనీ ఒక సామాన్య సంఘమై యున్నది.

మీరు వీడియో చూస్తుండగా మీ జూమ్ (ZÚME) మార్గదర్శక పుస్తకములో 3/3 బృందముల ఫార్మాట్ ను కనుగొనండి.

## శుభాకాంక్షలు! మీరు తరగతి 6 ను పూర్తి చేసియున్నారు.

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుట

మీరు ఇప్పటికే తెలుసుకొనియున్న దేవుని ఆజ్ఞలలో కనీసం ఒక దానికి విధేయత చూపుతూ నమ్మకత్వమును అభ్యాసం చేయుచు పంచుకొనుటకు ఈ వారము కొంత సమయం గడపండి.

## పంచుకొనుట

ఈ తరగతి మీరు వినిన మరియు నేర్చుకొనిన నమ్మకత్వమును గురించి మీరు ఆలోచించండి మరియు మీరు దేనిని గురించి పంచుకోవాలో దేవునిని అడగండి. మీరు వెళ్ళక ముందు ఆ వ్యక్తి యొక్క పేరును మీ బృందముతో పంచుకోండి.

## ప్రార్థించుట

దేవుడు చేసిన ప్రతి వాగ్ధానమును నెరవేర్చుటలో – ఆయన తన నమ్మకత్వమును చూపినందుకు దేవునికి వందనములు. మీరు లేక మీ బృందము వారు ఆయనకు మరింతగా నమ్మకముగా ఉండునట్లు ఆయనను సహాయం అడగండి.

# తరగతి 07

ఈ తరగతిలో, శిష్యులు శిక్షణా చక్రాన్ని నేర్చుకుంటారు, తద్వారా శిష్యులు ఒకటి నుండి అనేక ప్రాంతములకు వెళ్ళి ఒక పనిని ఒక ఉద్యమంగా మారుస్తారు. మనము 3/3 బృందపు ఫార్మాట్ ను కూడా అభ్యాసం చేసి మీరు కలిసి మార్గమును మరియు అభివృద్ధి చెందే మార్గమును గురించి నేర్చుకుంటాము.

---

## సిద్ధపడుట (Check-In)

ప్రారంభించుటకు ముందు సిద్ధపడుటకు కొంత సమయం తీసుకుందాము. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు విధాలుగా సవాలు చేయబడ్డారు:

1. మీరు దేవుని ఆజ్ఞలలో ఒక దానికి విధేయులై దానిని పంచుకొనుట ద్వారా మీరు మీ నమకత్వమును అభ్యాసం చేయవలెనని మీకు చెప్పబడియున్నది.
2. నమ్మకత్వము యొక్క ప్రాముఖ్యతను మీరు మరొకరితో పంచుకొనవలేనని మీరు ప్రోత్సహించాబడ్డారు.

ఈ వారము మీ బృందము ఏమి చేసిందో చూచుటకు కొన్ని నిమిషములు తీసుకోండి.

## ప్రార్థించుట

మీరు ప్రార్థించి యేసును నమ్మకముగా అనుసరించుటకు మీ బృందము తీసుకున్న నిర్ణయమును బట్టి దేవునికి వందనాలు తెలపండి మరియు మీ సహవాసములో మిమ్ముకను నడిపించునట్లు పరిశుద్ధాత్మదేవునిని ఆహ్వానించండి.

---

## తర్ఫీదు చక్రము

వినుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)

యేసు చెప్పెను - ***తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటిని కుమారుడును ఆలాగే చేయును....***

మీరెప్పుడైనా ఒక సైకిలును ఎలా నడపాలో నేర్చున్నారా? మీరెప్పుడైన ఎవరైనా నేర్చుకోనునట్లు సహాయపడ్డారా? అలా అయితే, మీకు ఇప్పటికే తర్ఫీదు చక్రమును గురించి తెలుసుకొని యున్నారనుటకు అవకాశములున్నాయి.

ఈ చక్రము ఒక నమూనా, సహకారము, వీక్షించుట మరియు విడిచిపెట్టుట వంటి సులభముగా ఉంటుంది:

మీరు ఒక్కసారి వెనక్కి చూసినట్లయితే, మీరెప్పుడు సైకిలు నడపలేదు కానీ మరొకరు నడుపుతుంటే మొదటి సారి చూస్తున్నారనుకోండి. దానిని ఒక నమూనా అంటారు.

నమూనా, సహకారము, వీక్షించుట మరియు విడిచిపెట్టుట.


నమూనా అనునది దానిని ఎలా చేయాలో ఇతరులకు చూపించుటయే.

ఒక బిడ్డ మొదట ఒకరు బైకును నడుపుట మొదటి సారి చూసినప్పుడు, వెంటనే ఆ ఆలోచన వస్తుంది. మోడలింగ్ అటువంటిది - ఇది తరచుగా చేయవలసిన అవసరం లేదు, సాధారణంగా ఇది ఒక్కసారి మాత్రమే చేయవలసి ఉంటుంది.

మొదటి బైక్ నడుపుటను తిరిగి ఆలోచించండి. మీరు చూడాలనుకుంటున్నారా? లేదా మీరు చాల ఉత్సాహముతో ఒకసారి ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నారా? ఎవరూ ఎప్పుడూ మీకు అవకాశం ఇవ్వక పోయినట్లయితే ఏమి చేస్తారు?

ఆ మొదటి బైకు నడుపుటను గురించి మరలా తిరిగి ఆలోచించండి. మీరు కేవలం చూడాలనుకుంటున్నారా? లేదా మీరు ప్రయత్నించడానికి ఉత్సాహమును చుపుతున్నారా? ఎవరూ ఎప్పుడూ మీకు అవకాశం ఇవ్వలేదా?

అతిగా మోడలింగ్ చేయడం నిజంగా శిక్షణ ప్రక్రియకు హాని చేయవచ్చు. మోడలింగ్ అనేది ఒకరికి కొంచెం మాత్రమే చూపుతుంది – తరువాత వాటిని ప్రయత్నించుటకు అవకాశం కలుగుతుంది.




కాబట్టి ఆ మొదటి రైడ్ గురించి ఏమి జరిగింది? వారు మీకు వారి సైకిలు ను ఇచ్చి వెళ్లిపోయరా?

బహుశా కాకపోవచ్చు.

అనేక మంది ప్రజలకు బైకును ఎలా నడపాలో తెలుసుకున్నప్పటికీ మొదట వేసిన కొన్ని పెడల్ వద్ద ఎవరో ఒకరు ఉండే ఉంటారు. మీతో పాటుగా నడుస్తూ మిమ్మలని ఒక దారిలో పెట్టేవారుగా ఉంటారు.

అదియే సహకారము.

నమూనా, **సహకారము**, వీక్షించుట మరియు విడిచిపెట్టుట.

సహకారము అనునది నేర్చుకోనువారు అభ్యాసం చేయునట్లు అనుమతించుట మరియు అదే సమయంలో వారు పడకుండునట్లు చూచుట.

సహకారము అనునది నమూనా కంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. కానీ చాలా ఎక్కువ సమయం తీసుకోదు. ఇది కొంత చేతితో పట్టుకొనుట, కొంత దిశ మరియు కొంత తర్ఫీదు అవసరం, కానీ ఇది కేవలం ఆధారముల మీద

నడిపించబడుతుంది. వెళ్ళడం గురించి. ఇది ఎవరైనా సంపూర్ణంగా ఉండటం గురించి కాదు. ఇది వారిని పెడల్ మీద నిలబెట్టుట గురించి చెప్పబడింది.

మీరు పెడల్ మీద కాలు పెట్టి నడపడం ప్రారంభించినప్పుడు ఒకరు మీ ప్రక్కన ఉండి వేగంగా నడవడం వల్ల మీరు కొంత వేగాన్ని పొందగలరని ఊహించగలరా? వారు మీతో ఎప్పుడు ఉండరు, మరియు మీ సంతులనాన్ని ఉంచడానికి మీరు ఎన్నడూ నేర్చుకోలేరు.

సహకారము అనునది ఒక వ్యక్తి ముందుకు వెళ్ళుటకు అనుమంతించి వారంతట వారే నడుపుటకు సహాయపడతారు. వారు కదులుట మొదలు పెట్టినప్పుడు, వారు తరువాత నేర్చుకునే వారికి ఒక నమూనాగా ఉంటారు.

వేరే వారి చేతులు బైక్ మీద లేనప్పుడు మీరు ఒంటరిగా ఉన్నారని అర్థం కాదు. కాని దూరం నుండి - సాధారణంగా ఎవరో ఒకరు ఒక కన్ను వేసి యున్నారు.

అదే వీక్షించుట.

నమూనా, సహకారము, **వీక్షించుట** మరియు విడిచిపెట్టుట.

వీక్షించుట అనునది నేర్చుకొనువాడు అతని నైపుణ్యతలో సామర్థ్యమును పొందేంత వరకు ప్రభావితం చేయబడుటయే వీక్షించుట.

బైకును నడుపుటలో ఒకరు లేచి నిలిచి ముందుకు త్వరితముగా వెళ్ళుట, కానీ దాని అర్థం వారికీ రోడ్డు నిబంధనలన్నియు తెలుసు అని అర్థం కాదు.

వీక్షించుట అనునది – చుట్టూ ఎవరు లేక పోయినా ఒకరు భద్రముగా ఉండునట్లు చూచుట. వీక్షించుట అనునది – ఎదురుగా ఎవరు లేకపోయినా లేక గమనించక పోయినా ఏమి చేయాలో తెలుసుకొనుట మాత్రమే కాదు కానీ దానిని చేయుటయే.

తర్ఫీదు చక్రములోని ఈ దశలో, నేర్చుకొనువారు ఎదుగుచు ఇతరులు కూడా ఎదుగునట్లు వారికి నేర్పిస్తారు... కాబట్టి వారు ఇతరులు ఎదుగునట్లు వారికి బోధిస్తారు. శిష్యులు శిష్యులను చేస్తారు, శిష్యులను చేస్తారు, శిష్యులను చేస్తారు. ఆ విధంగా వారు మూడవ నాలుగవ తరముల వరకు బోధిస్తూ ఉంటారు.

వీక్షించుట యనునది నేర్చుకొనువారిని పరిపక్వం చేయుట మరియు కేవలం దానికి మనసు కలిగి యుండుట మాత్రమే కాదు కానీ ఇతరులకు సహాయం చేయగలుగుట. వీక్షించుటకు కొంత సమయం పడుతుంది. ఒకవేళ అది నమూనా మరియు సహకారమును కలిపినా పది రెట్లు సమయం ఎక్కువ పట్టవచ్చు. అది చాలా సుదీర్ఘమైనది కావచ్చు. కానీ వేచియుండుట వలన ఎల్లప్పుడూ మంచిదే.

చివరకు – నడిపేవాడు బైకును నడుపుతాడు.

ఇదియే విడిచిపెట్టుట.

నమూనా, సహకారము, వీక్షించుట మరియు **విడిచిపెట్టుట.**

విడిచిపెట్టుట అనునది ఒక గ్రాడ్యుయేషన్ లాంటిది. ఒక విద్యార్థి ఒక ఉపాధ్యాయుడుగా మారతాడు. ఒక పనివాడు సహ పనివాడుగా మారతాడు. ఒక శిష్యుడు ఒక స్నేహితుడుగా మారతాడు.

బైక్ నడిపేటప్పుడు, మీరు నడపటానికి మీకు సహాయం చేసిన వాడు ప్రతిసారి మీరు నడిపేటప్పుడు మీతో ఉండరు. కొన్నిసార్లు మీరు విడిగా నడపాలి, లేక ఇతరులతో కలిసి నడపాలి లేక ఒంటరిగా నడపాలి. విడిచిపెట్టుట అనునది మీరు ప్రేమించే వారికి మీరిచ్చే ఒక బహుమానము – అదే స్వేచ్ఛ అనే బహుమానము,

వదిలిపెట్టుట అనునది మీరు ఇప్పటికే వెళ్ళిన చోటికి వేరే వారు వెళ్ళునట్లు తర్ఫీదునిచ్చుట కానీ మీరు వెళ్ళని ప్రాంతములకు కూడా వెళ్ళునట్లు వారిని మీరు ప్రోత్సహించుట.

నమూనా, సహకారము, వీక్షించుట మరియు విడిచిపెట్టుట - తర్ఫీదు చక్రము.

ఒకటి నుండి అనేకము వరకు. .

ఒక పరిచర్య నుండి ఒక ఉద్యమం వరకు.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి:

1. మీరెప్పుడైన తర్ఫీదు చక్రములో భాగముగా ఉన్నారా?
2. మీరెవరికి తర్ఫీదు నిచ్చారు? లేక ఎవరు మీకు తర్ఫీదునిచ్చారు?
3. ఒక వ్యక్తి విభిన్న నైపుణ్యతలను నేర్చుకొనునప్పుడు తర్ఫీదు చక్రములో విభిన్న భాగములలో ఉంటాడా?
4. ఎవరైనా అలా ఉంటే అదెలా ఉంటుంది?

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

---

## 3/3 బృందముల ఫార్మాట్ ను అభ్యాసం చేయండి

### అభ్యాసం మరియు చర్చ (90 నిమిషములు)

ఆక్టివిటీ (90 నిమిషములు) – మీ బృందమంతయు తరువాత 90 నిమిషములు 19-20 పేజీల్లో 3/3 బృందముల ఫార్మాట్ పద్ధతిని అభ్యసించండి.

- వెనకకు చూచుట – నమ్మకత్వమును అభ్యసించుటకు గత వారపు సవాళ్లను ఉపయోగించండి.
- పైకి చూచుట – మార్కు 5:1-20 ఉపయోగించి మీ బృందము ఈ వాక్య భాగమును చదువుతుండగా 1-4 ప్రశ్నలకు జవాబులివ్వండి.
- ముందుకు చూచుట – మీరేలా విధేయత చూపుట, తర్ఫీదునిచ్చుట మరియు పంచుకొనుటలో అభివృద్ధి చెందుతారనే విషయాన్ని నేర్చుకొనుటకు 5,6 మరియు7 ప్రశ్నలను ఉపయోగించండి.

**జ్ఞాపకముంచుకోండి** – ప్రతి బృందము వారి అభ్యాస సమయంలో 1/3 వంత సమయమును (లేక 30 నిమిషములు) తీసుకొనవలెను.

**ఆక్టివిటీ** (10 నిమిషము) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి:

1. మీరు 3/3 బృందముము గురించి ఎక్కువగా దేనిని ఇష్టపడ్డారు? ఎందుకు?
2. ఎక్కువగా సవాలు చేసేది ఏది? ఎందుకు?

________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**శుభాకాంక్షలు! మీరు తరగతి 7 ను పూర్తి చేసియున్నారు**

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుట

మీరు 3/3 బృందము అభ్యాస సమయంలో మీరు చేసిన సమర్పణల ఆధారముగా ఈ వారము విధేయత, తర్ఫీదు, మరియు పంచుకొనుటలో కొంత సమయం గడపండి.

## పంచుకొనుట

మీ బృందము మరలా కలుసుకొనుటకు ముందు ఎవరైతే 3/3 బృందము ఫార్మాట్ ను గురించి పంచుకోవాలనుకుంటున్నారో వారి కొరకు ప్రార్థించండి మరియు అడగండి.

## ప్రార్థించుట

దేవుడు మిమ్మును ఈ ప్రాముఖ్యమైన పనిలోనికి – ఆయన కుటుంబము ఎదుగుటకు మిమ్మును ఆహ్వానించిన దేవుని ప్రేమను బట్టి ఆయనకు వందనాలు తెలపండి!

# తరగతి 08

ఈ తరగతిలో, నాయకత్వపు కుడికాలు తక్కువ సమయంలో అనుచరులను జీవితకాల నాయకులుగా ఉండునట్లు ఎలా సిద్ధపరచాలో నేర్చుకుంటాము. నాయకత్వమునకు పరిచారము చేయుటలో యేసు అనుసరించిన పద్ధతిని గురించి మనము నేర్చుకుంటాము. మరియు మనము 3/3 బృందముగా తిరిగి మనము అభ్యాసం చేయుటలో సమయాన్ని గడుపుతాము.

---

## సిద్ధపడుట (Check-In)

ప్రారంభించుటకు ముందు సిద్ధపడుటకు కొంత సమయం తీసుకుందాము. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు విధాలుగా సవాలు చేయబడ్డారు:

1. మీ 3/3 బృందము అభ్యాసం సమయంలో మీరు తీసుకున్న సమర్పణల ఆధారముగా విధేయత, తర్ఫీదు మరియు పంచుకొనుటను అభ్యాసం చేయవలెనని మీకు చెప్పబడింది.
2. మీరు ఎవరైనా ఒకరితో 3/3 బృందము ఫార్మాట్ ను పంచుకొనవలేనని మీరు ప్రోత్సహించబడ్డారు. ఈ వారము మీ బృందము ఏమి చేసిందో చూచుటకు కొన్ని నిమిషములు తీసుకోండి.

# ప్రార్థించుట

మీ బృందము ఈ తర్ఫీదుకు వచ్చుటకు వారికి దేవుడిచ్చిన శక్తి, దృష్టి మరియు నమ్మకత్వమును బట్టి ఆయనకు ప్రార్థించి వందనములు తెలపండి. పరిశుద్ధాత్మ దేవుడు లేకుండా బృందము ఏమీ చేయలేరని వారికి జ్ఞాపకం చేయమని దేవునిని అడగండి.

---

# నాయకత్వముపు బృందములు

*వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)*

యేసు చెప్పెను – మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండ వలెను.

ఒకరు ఇద్దరుగా మారుతారు. ఇద్దరు నలుగురుగా మారతారు. నలుగురు ఎనిమిది మందిగా మారతారు.

వ్యక్తిగత అభివృద్ధి. తరాల హెచ్చింపు, అత్యధిక ఎదుగుదల.

దేవుడు తన సృష్టిలో నిర్మించిన నమూనా. దేవుడు ఆశించిన విధముగా తన కుటుంబము ఎదగాలని దేవుడు సహించిన మాదిరి ఇది. దేవుడు ఈ విధముగా తన కుటుంబము ఎదగాలని ఆశించాడు.

వినియోగదారులు నిర్మాతలుగా మారుట, నేర్చుకునేవారు నాయకులుగా మరియు శిష్యులు శిష్యులను చేయువారుగా మారునట్లు మనము 3/3వ వంతు పద్ధతిని ఇప్పటికే నేర్చుకున్నాము.

బృందము కదులుతూ ఉన్నప్పుడు నాయకత్వపు సెల్స్ పని చేయును.

సంచారకులు, విద్యార్థులు, మిలిటరీ వ్యక్తులు,కాలానుగుణ కార్మికులు ఒక నాయకత్వపు సెల్ లో ఇప్పటికే యేసును అనుసరిస్తూ గొప్ప పరిచర్యను చేయుచున్నారు. వారి సంస్కృతులు, వారి వృత్తులు మరియు వారి కాలానుగుణ జీవితము కారణంగా – వారు కొనసాగించే బృందములను ఏర్పాటు చేయుట వారికి కష్టం కావచ్చు, కానీ వారు ప్రయాణం చేసే ప్రతి ప్రదేశంలో బృందములను ప్రారంభించుటకు ఖచ్చితముగా తర్ఫీదు పొందియున్నారు.

అదే సమయంలో ఒక ప్రజల బృందము విశ్వాసములోనికి వచ్చినట్లయితే నాయకత్వపు సెల్స్ బాగుగా పని చేస్తాయి. ఒక కుటుంబము, స్నేహితుల నెట్వర్క్, లేక ఒక చిన్న గ్రామమైనా జీవితకాల నిర్మాతలను తయారు చేయుటకు – వ్యక్తిగత ఫాలో అప్ లేక ఆత్మీయ తర్ఫీదు లేకపోయినా కొద్ది కాలములో తర్ఫీదు చేయగలరు. వెనుకకు చూచుట – పైకి చూచుట – ముందుకు చూచుట

వెనుకకు చూచుట - గత తరగతులను ఉపయోగించి ఒకరిని ఒకరు పరిశీలించుకొనునట్లు విధేయత చూపుట, తర్ఫీదు నిచ్చుట, సవాళ్లను పంచుకొనుట

నేర్చుకొనుట – విధేయత చూపుట – పంచుకొనుట

ఈ విధమైన కూడికలు వ్యక్తిగత విశ్వాసులలో కొనసాగుతున్న ఆత్మీయ ఎదుగుదలను మరియు యేసు అనుచరుల బృందములో కొనసాగుతున్న ప్రత్యుత్పత్తి ఎదుగుదలను ఉత్పత్తి చేస్తుంది. ఆయన విధానము శిష్యుల సంఖ్యలో ఎదుగుదలకు సహాయపడుతుంది.

కానీ ఒక బృందము చాలా కొద్ది కాలమే కలిసి యున్నట్లయితే ఏమి జరుగుతుంది. అవి ఇంకనూ ఎదుగుతాయా మరియు దేవుని రాజ్యమును పునరుత్పత్తి చేస్తాయా?

ఒక బృందముగా కలిసి ఎంత కాలము ఉండగలరనే పరిమితిని తెలుసుకున్నప్పుడు మీరు 3/3వ వంతు పద్ధతికి నాయకత్వపు బృందములు కొంచెం దూరంలో ఉంటాయి. నాయకత్వపు బృందములు జీవితకాలము నిలిచియుండే ప్రత్యుత్పత్తి పద్ధతులను వ్యక్తిగత విశ్వాసులు కొద్ది కాలములో నేర్చుకొనుటకు తర్ఫీదునిస్తాయి.

నాయకత్వపు బృందములు నేర్చుకునే వారు నాయకులుగా మారునట్లు సహాయపడుట ద్వారా నూతన బృందములు ప్రారంభించబడతాయి, నూతన సంఘములకు తర్ఫీదు ఇవ్వబడుతుంది మరియు దేవుని కుటుంబము ప్రారంభించబడునట్లు అనేక నాయకత్వపు సెల్స్ ప్రారంభించ బడుతుంది.

నాయకత్వపు సెల్స్ అనుచరులను చాలా తక్కువ సమయంలో సిద్ధపరచి జీవితకాల నాయకులుగా మారుస్తారు.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో చర్చించండి:

1. మీకు తెలిసిన యేసు యొక్క అనుచరుల బృందము ఇప్పటికే కలుసుకొనుచున్నారా లేక జూమ్ (ZÚME) తర్ఫీదు నేర్చుకొనుటకు ఒక నాయకత్వపు సెల్ ను ఏర్పరచునట్లు మీరు కలుసుకొనుటకు సిద్ధంగా ఉన్నారా?
2. వారిని ఒక చోటికి తీసుకురావాలంటే ఏమి అవసరం?

గమనిక – నాయకత్వపు బృందములు 3/3 వ వంతు బృందములుగా వారు ముందుగానే నిర్ణయించబడిన మరియు పరిమితి గల సమయంలో నిర్వహించబడతాయి (ఈ జూమ్ (ZÚME) తర్ఫీదు వలె). ఉద్దేశ్యమేదనగా ప్రజలను బృందములుగా బయటికి పంపి ముగింపులో వారి స్వంత బృందములను మరియొక నాయకత్వపు సెల్ ను ఏర్పాటు చేయునట్లు వారికి తర్ఫీదు నిచ్చుట.

## 3/3 బృందముల ఫార్మాట్ ను అభ్యసించండి

అభ్యాసం మరియు చర్చ (*90* నిమిషములు)

ఆక్టివిటీ (90 నిమిషములు) - మీ బృందమంతయు కలిసి తరువాత 90 నిమిషములు 19-20 పేజీల్లో 3/3 బృందపు ఫార్మాట్ ను ఉపయోగించి అభ్యసించండి.

ఈ సమయంలో:

- వెనుకకు చూచుట – గత తరగతులను ఉపయోగించి ఒకరిని ఒకరు పరిశీలించుకొనునట్లు విధేయత చూపుట, తర్ఫీదు నిచ్చుట, సవాళ్లను పంచుకొనుట
- పైకి చూచుట – అపోస్తలుల కార్యములు 2:42-47 ను ఉపయోగించి మీ బృందము ఈ వాక్య భాగమును చదువుతుండగా 1-4 ప్రశ్నలకు జవాబులివ్వండి.
- ముందుకు చూచుట – 5, 6 మరియు 7వ ప్రశ్నలను ఉపయోగించి మీరు ఎలా విధేయత చూపుట, తర్ఫీదునిచ్చుట మరియు పంచుకొనుటలో అభివృద్ధి చెందుటను నేర్చుకొనుట.

తరగతి యంతటిలో ప్రతి ఒక్కరూ నడిపించుటకు, ప్రార్థించుటకు మరియు ప్రశ్నలు అడుగుటకు వంతు వచ్చునట్లు అందరికీ అవకాశం ఇవ్వండి. కొంచము అభ్యాసంతో ఏది బాగుగా అభివృద్ధి చెందుతుందో ఒకరికొకరు ప్రోత్సహించండి మరియు బృందాములో ప్రతి ఒక్కరూ బహుగా ఎదుగునట్లు ఏమేమి అడుగులు తీసుకొనవలేనో నేర్చుకొని ప్రోత్సహించండి.

**జ్ఞాపకముంచుకోండి** – మీ అభ్యాస సమయం నుండి ప్రతి ఒక్కరు 1/3 వ వంతు (30 నిమిషములు) సమయమును తీసుకోండి.

## శుభాకాంక్షలు! మీరు తరగతి 8 ను పూర్తి చేసియున్నారు

తరువాత తరగతికి సిద్ధపడుటకు తీసుకొనవలసిన మెట్లు ఈ క్రింద ఇవ్వబడి యున్నవి.

---

## విధేయత చూపుట

మీరు 3/3 బృందము అభ్యాస సమయంలో మీరు చేసిన సమర్పణల ఆధారముగా ఈ వారము విధేయత, తర్ఫీదు, మరియు పంచుకొనుటలో కొంత సమయం గడపండి.

## పంచుకొనుట

మీ బృందము మరలా కలుసుకొనుటకు ముందు ఎవరైతే నాయకత్వపు సెల్ సాధనమును గురించి పంచుకోవాలనుకుంటున్నారో వారి కొరకు ప్రార్థించండి మరియు అడగండి. ఆ వ్యక్తి యొక్క పేరును మీ బృందముతో పంచుకోండి.

## ప్రార్థించుట

మనకు దేవుడు నిజమైన సేవకులను చూపించునట్లు యేసును మన కొరకు పంపినందుకు వందనాలు చెప్పండి. మన జీవితమును సేవలో వినియోగించుటకు గొప్పపరిచర్యను మన జీవితములో సాధ్యపరచినందుకు ఆయనకు వందనాలు తెలపండి!

# తరగతి 09

ఈ తరగతిలో సరళ పద్ధతులు రాజ్యపు ఎదుగుదలను ఎలా తగ్గిస్తుందో మరియు వరుస పద్ధతుల ఆలోచనలు లేకుండా ఉంటే శిష్యుల ఎదుగుదలను గురించి నేర్చుకుంటాము. శిష్యులను తయారు చేయుటలో పట్టే సమయాన్ని మరియు మన పేస్ వేగవంతం కావడాన్ని మనము కనుగొంటాము. యేసు అనుచరులు నగర వ్యాప్తంగా పెరుగుతున్న విశ్వాసుల నమ్మకమైన, ఆధ్యాత్మిక కుటుంబముగా మారుటకు యేసు యొక్క అనుచరులు రెండు సంఘాల్లో భాగంగా ఎలా ఉంటారో తెలుసుకుంటాం. చివరగా మనము సామాన్య 3-నెలల ప్రణాళిక మీ ప్రయత్నాల మీద ఎలా దృష్టిని కలిగియుండుట మరియు మీ ప్రయత్నాలను వృద్ధి చేయుట ద్వారా దేవుని కుటుంబం పెరుగుతుంది.

---

## సిద్ధపడుట (Check-In)

ప్రారంభించుటకు ముందు సిద్ధపడుటకు కొంత సమయం తీసుకుందాము. గత తరగతి ముగింపులో మీ బృందములోని ప్రతి ఒక్కరు రెండు విధాలుగా సవాలు చేయబడ్డారు:

1. మీ 3/3 బృందము అభ్యాసం సమయంలో మీరు తీసుకున్న సమర్పణల ఆధారముగా విధేయత, తర్ఫీదు మరియు పంచుకొనుటను అభ్యాసం చేయవలెనని మీకు చెప్పబడింది.
2. మీరు ఎవరైనా ఒకరితో నాయకత్వపు బృందముల సాధనమును గురించి తెలుసుకొనవలేనని మీరు ప్రోత్సహించ బడ్డారు. ఈ వారము మీ బృందము ఏమి చేసిందో చూచుటకు కొన్ని నిమిషములు తీసుకోండి.

## ప్రార్థించుట

దేవుని మార్గములు మన మార్గముల వంటివి కావు మరియు ఆయన ఆలోచనలు మన ఆలోచనల వంటివి కావు కాబట్టి మీరు ఆయనకు ప్రార్థించి వందనములు తెలపండి. మీ బృందములో ప్రతి ఒక్కరు క్రీస్తు మనస్సును కలిగియుండునట్లు – ఎల్లప్పుడు ఆయన తండ్రి యొక్క పనిమీద దృష్టియుంచునట్లు సహాయం చేయమని ఆయనను అడగండి. మీరు కలుసుకునే సమయమును పరిశుద్ధాత్మ దేవుడు నడిపించునట్లు మరియు ఈ తరగతిని ఉత్తమ తరగతిగా చేయునట్లు ఆయనకు ప్రార్థించండి.

## వరుస కానిది

*వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)*

వరుస క్రమంలో ఆలోచించుట అనునది రాజ్యపు ఎదుగుదలను పెంచుతుంది.


శిష్యులను త్వరగా చేసే శిష్యులను చేయుటకు, విభిన్న విషయాలు ఒకే సమయంలో జరుగునని మరియు అవి జరుగుటకు ఒకే క్రమము అనేది ఏదియు ఉండదని మీరు జ్ఞాపకముంచుకొనవలెను.

వరుసలో జరుగని ఎదుగుదలలోని శక్తిని గురించి మీరు నేర్చుకొనవలెను.

ప్రజలు శిష్యులు పెరుగుటను గురించి ఆలోచించినప్పుడు, వారు తరచూ దీనిని ఒక దశల వారీ ప్రక్రియగా భావిస్తారు.

మొదట ప్రార్థన. తరువాత సిద్ధపాటు. తరువాత దేవుని సువార్తను పంచుకొనుట. తరువాత శిష్యులను నిర్మించడం. తరువాత సంఘాలను నిర్మించుట. తరువాత నాయకులను అభివృద్ధి చేయుట. తరువాత పునరుత్పత్తి. మనము ఈ క్రమంలో నేర్చుకున్నప్పుడు, రాజ్య వృద్ధి అనేది సులభమైన, సరళమైన మరియు క్రమబద్ధమైన ప్రక్రియగా ఉంటుంది.

ఒక సమస్య అది ఎల్లప్పుడూ ఎలా పనిచేస్తుందో కాదు. ఒక పెద్ద సమస్య ఏమిటంటే అది తరచుగా ఎలా పనిచేస్తుందో అనేది కాదు.





ఆత్మీయ తరము

ఈ రేఖ ఒక వ్యక్తి జీవితాన్ని సూచిస్తుంది. ఇక్కడ పుట్టుక ఉంది. మొదటిసారిగా వారు దేవుని సువార్తను విన్నారు. ఇక్కడ వారు యేసును అనుసరించడానికి ఎంచుకున్నారు. వారు మొదట వారి కథను మరియు దేవుని కథను పంచుకున్నప్పుడు వారు ఎదుగుట ప్రారంభమవుతుంది. మరియు ఇక్కడ ఈ జీవితం ముగుస్తుంది.

యేసును గూర్చి మొట్టమొదట వినినప్పటి నుండి యేసును గురించి పంచుకునేంత వరకు ఉన్న కాలాన్ని మనము ఆత్మీయ తరము అని పరిగణిస్తాము. ఇది ఎదుగుదలకు ముందు ఉండే సమయం. దేవుని కుటుంబము పెరుగుదలకు ముందు సమయం ఇది. ఈ విధంగా శిష్యరికం సాధారణంగా బోధించబడుతోంది.

కానీ మనము ఉత్తమ ఆశీర్వాదము వంటి ఒక నమూనా ఉపయోగించినప్పుడు - ఏమి జరుగుతుందో చూద్దాము.




ఇప్పుడు ఒక కొత్త శిష్యుడు వెంటనే హెచ్చిచడం మొదలవుతుంది. ఆత్మీయ తరం తగ్గిపోతుంది. కొందరు దేవుని సువార్తను త్వరలోనే వింటారు. దేవుని కుటుంబం త్వరగా పెరుగుతుంది. ఎక్కువ మంది నిత్యత్వం కొరకు రక్షింపబడ్డారు.

మరియు అది అంతయు - వారు అభివృద్ధి చెందినప్పుడు కేవలం ముందుకు సాగుట ద్వారా జరుగుతుంది.


కానీ మనం దీనిని కొనసాగించినట్లయితే? ఎవరైనా త్వరగా హెచ్చించడం మొదలైతే ఏమి జరుగుతుంది? మొదట వారు విశ్వసించిన తర్వాత కంటే మొదటిసారి విన్న తర్వాత వారు పంచుకొనుట ప్రారంభిస్తే ఏమి చేయాలి? కొందరు కొంతమందితో బృందముగా కూడుకొని వారు దేవుని వాక్యం నుండి ఏమి నేర్చుకున్నారో వారు తమ స్నేహితులు, కుటుంబాలతో పంచుకుంటారు.

ఒక బృందమును ఏర్పరచడం, వారు నేర్చుకున్న దానిని పంచుకోవడం, మరియు దాన్ని ఎలా చేయాలో ఇతరులకు చూపుట ద్వారా దేవుని కుటుంబం మరింత వేగంగా పెరుగుతుంది.

మనము రక్షింపబడిన తరువాత పంచుకునేది కాదు కానీ ఇప్పుడు శిష్యుడు యేసు వద్దకు ఒక మార్గముగా ఉన్నాడు. ఇది ఒక కుటుంబం లేదా స్నేహితులు లేదా ఒక గ్రామం కూడా యేసును వెంబడించే మార్గం.

కానీ ఎవరో ముందుగానే హెచ్చించబడితే ఏమి జరుగుతుంది? దేవుని కుమారుని కలుసుకొనక ముందే దేవుని మార్గాలను ఎవరైనా పంచుకుంటే ఏమి చేయాలి?

కొన్నిసార్లు ఒక బృందము దేవుని సువార్తను వెంటనే వినడానికి సిద్ధంగా లేకపోవచ్చు.




కానీ ఈ బృందము ఇప్పటికీ - సమాజ అభివృద్ధి లేదా నాయకత్వ శిక్షణ వంటి ప్రయత్నాల ద్వారా దేవుని నమూనాలను నేర్చుకోవచ్చు. నేర్చుకోవడం - విధేయత - భాగస్వామ్యం - మరియు వారు మొదట యేసు గురించి వినడానికి ముందు ఇతరులు బోధించడానికి ఈ బృందము దీనిని ఎదుగుదలకు పని చేయుట ప్రారంభించవచ్చు.

ఇది జరిగినప్పుడు, దేవుని మార్గాలు సుముఖత గల హృదయాలలోకి ముద్రించ బడతాయి. ఆయన నమూనాలు ఒక సంఘం మరియు వ్యక్తిగత జీవితాలలో ముద్రించ బడతాయి. అప్పుడు దేవుడు తన మార్గాన్ని సిద్ధం చేసాడు – వారు స్వీకరించిన సత్యమును దేవుని సువార్త వారికి బయలుపరుస్తుంది.

ఇది ఒక సంస్థ, సమాజం, లేదా ఒక దేశం కూడా యేసును అనుసరించడానికి వస్తాయి.

వరుసలో లేని పెరుగుదల ఇప్పటికీ "వాట్ ఈస్ ఎసెన్షియల్?" కి అవసరం. ఏ ప్రక్రియ అయినా - పెద్ద ప్రశ్న ఎప్పుడూ ఒకే విధంగా ఉంటుంది - విశ్వాసంగల మంచి నేల ఎవరు? ఎవరు దేవుని మార్గాలను నేర్చుకొని అభ్యాసం చేస్తారు?

ఈ మంచి మట్టిని వెల్లడించడం - ఈ మంచి హృదయాలను కనిపెట్టడం - మన సమయాన్ని, శక్తి మరియు కృషికి విలువైనది. ఇవి మన హృదయాలను వీటి కోసమే కుమ్మరిస్తాము. వీటి కొరకే మన జీవితాలను మనం కుమ్మరిస్తాము.

ఇవి దేవుని రాజ్యాన్ని ఉత్తమంగా హెచ్చిస్తాయి.

**ఆక్టివిటీ** (10 నిమిషములు) – ఈ క్రింది ప్రశ్నలను మీ బృందముతో పంచుకోండి:

1. ఈ విడియోలో మీరు వినిన ఉత్సాహభరితమైన ఆలోచన ఏది? ఎందుకు?
2. అత్యంత సవాలు కలిగిన ఆలోచన ఏది? ఎందుకు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

---

## పేస్ (Pace)

*వీక్షించుట / చదువుట మరియు చర్చించుట (15 నిమిషములు)*

పేస్ అనునది సమయమునకు సంబంధించినది – ఎంత త్వరగా లేక ఎంత ఆలస్యముగా పనులు జరుగుతాయనే దాని మీద ఆధారపడియున్నది. మనమంతా మన నిత్యత్వమును ఎక్కడ గడపుతామనే దానిని గురించి - సమయం ఉనికిలో – మనము "జీవితం" అని పిలిచిన కొద్ది కాలంలోనే నిర్ణయించబడుతుంది.

దేవుడు మనపట్ల ఓపికతో ఉన్నాడని దేవుని వాక్యము చెప్తుంది - ఎవ్వరూ నశించుటకు కాదు, కానీ ప్రతి ఒక్కరూ చుట్టూ తిరుగుతూ, ఆయనను అనుసరించుట.

